జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం


WANTED
గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.
ప్రజాజ్యోతి
సంప్రదించవలసిన నెంబర్లు
9440231967

కృష్ణ | గురువారం 6 ఆగస్టు 2026 | సంపుటి : 01 | సంచిక :203 | పేజీలు : 12 | వెల : 3/- | PRGI No. APTEL/26/A0119,

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం పర్వదినం: సికింద్రాబాద్ బోనాలు, స్పెషల్ ఉత్సవం సూర్యోదయం: 5.40 । సూర్యాస్తమయం: 6.27 చంద్రోదయం: 9.03 । చంద్రాస్తమయం: 8.35 తిథి: బహుళ చవితి రా. 9.07 వరకు, తదుపరి పంచమి నక్షత్రం: పూర్వాభాద్ర రా. 8.41 వరకు, తదుపరి ఉత్తరాభాద్ర యోగం: అతిగండం రా. 10.34 వరకు, తదుపరి సుకర్మ కరణం: బవ ఉ. 9.15 వరకు, తదుపరి బాలువ రా. 9.07 వరకు, తదుపరి కౌలవ

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## మౌలిక సదుపాయాలు విస్తరించాయి

- ఆర్టికల్ 370 రద్దు తర్వాత జమ్మూకశ్మీర్, లద్దాఖ్ ప్రజల జీవితాల్లో చాలా మార్పులు వచ్చాయి
- ఆర్టికల్ 370 రద్దు తర్వాత- జమ్మూకశ్మీర్ విద్య, వైద్యం, వ్యాపార, క్రీడా రంగాలు మెరుగయ్యాయ్
- ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు
- విద్య, ఆరోగ్య సంరక్షణ, వ్యాపార, క్రీడలు వంటి రంగాల్లో అవకాశాలు

## నిరసనల వేళ పోలీసులు సంయమనం పాటించాలి

- యువతపై కఠినంగా వ్యవహరించడం సరికాదు
- మార్చ్ టూ పార్లమెంట్ విషయంలో సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు
- రాళ్లు విసిరిన యువతపై కఠినంగా వ్యవహరించడం సరికాదని వ్యాఖ్య
- విద్యార్థులకు కౌన్సిలింగ్ ఇచ్చి, వారి సమస్యను వినాలన్న సుప్రీం
- యువత హింసకు పాల్పడకుండా ఉండేలా మనం జాగ్రత్తగా వ్యవహరించాలి



# అపోహలు వద్దు



- గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలో పుష్కర స్నానం ఆచరించినా పుణ్యం లభిస్తుంది
- భక్తుల్లో విశ్వాసాన్ని కల్పించేందుకు ఇప్పటి నుంచే కార్యాచరణ సిద్ధం చేయాలన్న సీఎస్ జి.సాయి ప్రసాద్
- ఇకపై పుష్కరాల ఏర్పాట్లపై ప్రతి 15 రోజులకు ఒకసారి సమీక్ష
- 2027 గోదావరి పుష్కరాలకు భారీ ఏర్పాట్లు

**అమరావతి**

రానున్న 2027 గోదావరి పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండేందుకు ప్రభుత్వం తగిన జాగ్రత్తలు తీసుకుంటుంది. గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలోనైనా పుణ్యస్నానం ఆచరించవచ్చనే విస్తృత అవగాహనను కల్పించేలా ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళికలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించింది. అందులో భాగంగా ఏర్పాట్లను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సీఎస్) జి.సాయి ప్రసాద్ పర్యవేక్షిస్తున్నారు. గోదావరి పుష్కరాలపై సచివాలయంలో ఆయన అధికారులతో సమీక్ష నిర్వహించారు. "స్నానం - దానం - పితృతర్పణం" వంటి నినాదంతో - మిగతా3లో



## జమ్మూకశ్మీర్, లద్దాఖ్
# భారత్‌లో అంతర్భాగమే

- భారత అంతర్గత వ్యవహారాల్లో జోక్యం చేసుకునేందుకు పాక్ దుష్ప్రచారం
- దాయాదికి కేంద్రం చురకలు
- జమ్మూకశ్మీర్, లద్దాఖ్ కేంద్ర పాలిత ప్రాంతాలు భారత్‌లో అంతర్భాగమేనని వ్యాఖ్యానించిన జైస్వాల్
- భారత్‌పై ఆరోపణలు చేయడం కంటే ముందుగా పీఓకేలో జరుగుతున్న రక్తపాతాన్ని ఆపాలని సూచన

## విశాఖ సమగ్రాభివృద్ధికి
# మైక్రో ప్లానింగ్

- వీఈఆర్ ప్లానింగ్ కోసం ఆంధ్రా యూనివర్సిటీ సేవలు
- విశాఖ ఎకనమిక్ రీజియన్ అభివృద్ధి ప్రణాళికల సమీక్షలో సీఎం చంద్రబాబు
- వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు అవకాశం
- బేసిటీ ప్రాజెక్టును యాంకర్ ప్రాజెక్టుగా అభివృద్ధి చేపట్టేలా ప్రణాళికలు సిద్ధం



**అమరావతి**

విశాఖ ఎకనమిక్ రీజియన్ సమగ్రాభివృద్ధికి సూక్ష్మ స్థాయి ప్రణాళికలను రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశించారు. ఈ రీజియన్ పరిధిలోని అన్ని ప్రాంతాలను, అన్ని రంగాలను పరిగణనలోకి తీసుకుంటూ పూర్తి స్థాయి అభివృద్ధి ప్రణాళిక చేయాలని సూచించారు. బుధవారం క్యాంప్ కార్యాలయంలో విశాఖ ఎకనమిక్ రీజియన్ - వీఈఆర్ అభివృద్ధి ప్రణాళికలపై సీఎం సమీక్షించారు. విశాఖ రీజియన్ పరిధిలో కొత్త ప్రాజెక్టులు.. సీఆర్జెడ్ రీ-క్లాసిఫికేషన్, వైజాగ్ బే సిటీ, బే-సిటీ అథారిటీ ఏర్పాటు వంటి అంశాలపై సీఎం సమీక్షించారు. వీఈఆర్ పరిధిలో మొత్తంగా రూ. 9.50 లక్షల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చేందుకు - మిగతా3లో

## చంద్రబాబు పాలన రైతులకు
# హానికరం

- పొగాకు రైతులను వెంటనే ఆదుకోవాలి
- వెంటనే మార్క్‌ఫెడ్‌ను రంగంలోకి దించాలి
- తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటించిన మాజీ సీఎం వైయస్ జగన్



**దేవరపల్లి**

రైతులు ఆత్మహత్య చేసుకున్నా ప్రభుత్వం స్పందించడం లేదు. అధికారంలోకి రాగానే రైతులకు రెట్టింపు సాయం చేస్తాం అని చంద్రబాబు చెప్పి అధికారంలోకి వచ్చాక రైతులను మోసం చేశారని ధ్వజమెత్తారు. తీవ్ర ప్రతికూల పరిస్థితుల మధ్య నష్టపోతున్న పొగాకు రైతులతో స్వయంగా మాట్లాడేందుకు మాజీ ముఖ్యమంత్రి, వైయస్సార్‌సీపీ అధ్యక్షుడు శ్రీ వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తూర్పు గోదావరి జిల్లా దేవరపల్లిలో పర్యటించారు. స్థానిక పొగాకు కొనుగోలు కేంద్రం సందర్శించిన ఆయన, కొనుగోళ్ల ప్రక్రియను పరిశీలించారు. అనంతరం రైతులతో ముఖాముఖిలో పాల్గొన్న ఆయన, పొగాకు పంట సాగు, గిట్టుబాటు ధర, కొనుగోళ్లు, వారు ఎదుర్కొంటున్న సమస్యలు తదితర వివరాలు ఆరా తీశారు. రైతుల సమస్యలు, ఇబ్బందులపై వారితో నేరుగా చర్చించిన వైయస్ జగన్, అనంతరం అక్కడే మీడియాతో మాట్లాడారు. ఈ సందర్భంగా వైయస్ జగన్ ఏం మాట్లాడారంటే..: అన్నింటా విధ్వంసం. ప్రశ్నిస్తే అరెస్టులు. ఈ 26 నెలల చంద్రబాబునాయుడు పాలనలో ఈరోజు అన్ని వర్గాలు నష్టపోయిన పరిస్థితులు కనిపిసాయి. ఈరోజు చంద్రబాబు పరిపాలన లో ఏం జరుగుతోంది అంటే, విద్య, వైద్యం, వ్యవసాయం, - మిగతా3లో

## యువతపై జరిగిన హింసకు అమిత్ షానే బాధ్యుడు

- విద్యార్థులకు సంబంధించి ఏం జరిగిందో పార్లమెంటులో వివరించే ధైర్యం ఆయనకు లేదని విమర్శలు
- కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ
- రాజ్యాంగం కోసం పోరాడి, భారతదేశ భావనను పరిరక్షించిన వేలాది మంది విద్యార్థులను చూసి గర్వంగా ఉంది
- తమ భవిష్యత్తు కోసం, న్యాయమైన పరీక్షా విధానం కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలపడంలో ఎలాంటి తప్పులేదు








## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లేవ్

- డీలిమిటేషన్, మహిళా రిజర్వేషన్ బిల్లుల కోసం ప్రత్యేక పార్లమెంట్ సమావేశాలు లేవు
- కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు స్పష్టత- బిల్లులపై రాహుల్ గాంధీతో చర్చలు
- 2029 ఎన్నికల నాటికి మహిళా రిజర్వేషన్ అమలు చేయాలని ప్రభుత్వం ప్రణాళికలు

# బీసీలకు చట్టంతో రక్షణ

- దేశంలోనే మొదటి సారి బీసీ రక్షణ చట్టం ఏపీలోనే
- మంత్రులు సవిత, అచ్చెన్నాయుడు, పార్థసారథి
- బీసీ ముసాయిదా రక్షణ చట్టం జాతీయ బీసీ కమిషన్ దృష్టికి తీసుకెళతాం
- కేంద్ర ప్రభుత్వ సహకారంతో వీలైనంత త్వరగా బీసీ రక్షణ అమలయ్యేలా చర్యలు




**అమరావతి**

బీసీ రక్షణ చట్టంతో వెనుబడిన వర్గాలు గౌరవ ప్రదంగా సామాజిక జీవనం కొనసాగించేలా రక్షణ కల్పిస్తున్నామని, కులం, వృత్తుల పేరుతో దూషిస్తే కఠినంగా శిక్షించేలా చట్టం రూపొంది స్తున్నామని మంత్రులు ఎస్.సవిత, అచ్చెన్నాయుడు, పార్థసారథి తెలిపారు. ఈ చట్టంపై మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల అభిప్రాయాలు తీసుకున్నామని, - మిగతా3లో

# ఘనంగా నవోదయ ఫౌండేషన్ డే వేడుకలు

## – ప్రిన్సిపల్ ఈ పద్మావతి






**ఎమ్మిగనూరు, ఆగస్టు 05(ప్రజా జ్యోతి ):**మండల పరిధిలో ని బనవాసి పీఎం శ్రీ జవహర్ నవోదయ విద్యాలయంలో నవోదయ ఫౌండేషన్ డే--2026 వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆదోని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ తేజస్విని, ఎమ్మిగనూరు తహసీల్దార్ కె. శ్రీనివాసులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా విద్యాలయ ప్రిన్సిపాల్ ఈ. పద్మావతి మాట్లాడుతూ నవోదయ విద్యాలయాలు విద్యార్థుల సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి వేదికలుగా నిలుస్తున్నాయని తెలిపారు. విద్యతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, నైతిక విలువలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. నవోదయ విద్యార్థులు దేశవ్యాప్తంగా వివిధ రంగాల్లో ప్రతిభ కనబరుస్తూ విద్యాలయానికి మంచి పేరు తీసుకొస్తున్నారని అన్నారు.ముఖ్య అతిథి తేజస్విని మాట్లాడుతూ నవోదయ విద్యార్థులతో మమేకం కావడం ఆనందంగా ఉందన్నారు. విద్యార్థుల్లో కనిపించే క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, సేవాభావం ఆదర్శప్రాయమని కొనియాడారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాలను సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.ఎమ్మిగనూరు తహసీల్దార్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ నవోదయ విద్యాలయాన్ని సందర్శించడం ద్వారా తన బాల్య జ్ఞాపకాలు గుర్తుకు వచ్చాయని తెలిపారు. విద్యాలయంలో నెలకొన్న ఆహ్లాదకరమైన విద్యా వాతావరణం ఆకట్టుకుందని పేర్కొన్నారు విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థానాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.తెలుగు అధ్యాపకులు కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యాలయంలో విద్యా ప్రమాణాలు రోజురోజుకూ మెరుగుపడుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా జేఈఈ, ఇతర పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణ ద్వారా పలువురు విద్యార్థులు ప్రతిష్ఠాత్మక విద్యాసంస్థల్లో ప్రవేశాలు సాధించారన్నారు. ఈ కార్యక్రమంలో నవోదయ ఉపాధ్యాయులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# పోడు భూములకు పోలవరం పరిహారం 40 లక్షలు

### ఇప్పిస్తామంటూ గిరిజనులకు కుచ్చు టోపీ

### 2020 లోనే పోడు పట్టాలు ఇప్పిస్తానంటూ పెద్ద ఎత్తున వసూళ్లు

### అసలు ప్రభుత్వం మంజూరు చేసింది కేవలం టేకూరుకు 15 పట్టాలు మాత్రమే





**వేలేరుపాడు : 05 ఆగస్ట్ వేలేరుపాడు : ప్రకజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** ఏలూరు జిల్లా వెలేరుపాడు మండలం కట్కూరు పంచాయతీ పరిధిలోని టేకూరు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో సుమారు రెండు వందల ఎకరాల పోడు భూముల్లో అదే గ్రామానికి చెందిన 120 మంది గిరిజన కుటుంబాలు తమ తాతల తండ్రుల కాలం నుండి సాగు చేసుకుని కుటుంబ జీవనం సాగిస్తున్న పోడు భూములకు పోడు హక్కు పత్రాలు ఇప్పిస్తానని, హక్కు పత్రాలు ఇప్పిచ్చిన తర్వాత అదే భూములకు ఎకరానికి రూ. 40 లక్షల రూపాయల చొప్పున పోలవరం భూపరిహారం వచ్చేలా చేస్తానని మాయ మాటలతో నమ్మబలికి, అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి, 22 మంది గిరిజన రైతుల నుంచి పేరుకొక్కంటికి రూ. 2 లక్షల రూపాయల చొప్పున అక్రమంగా వసూలు చేశాడని, 2020 వ సంవత్సరం లో టేకూరు గ్రామంలో 15 మంది గిరిజన రైతులకు ప్రభుత్వం పోడుహక్కు పత్రాలు మంజూరు చేయగా, అదే గ్రామానికి చెందిన 120 మంది గిరిజన రైతులకు హక్కు పత్రాలను ప్రభుత్వం మంజూరు చేసిందని, అవి తన వద్దే ఉన్నాయని చెబుతూ, రెండు లక్షల రూపాయలు ఇచ్చిన వారికి మాత్రమే హక్కు పత్రాలను ఇస్తానని, అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వ్యక్తిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పలువురు బాధిత గిరిజనులు వేలేరుపాడు తాసిల్దార్ కార్యాలయం ఎదుట ఆ ఆందోళనకు దిగారు. అనంతరం వేలేరుపాడు డిప్యూటీ తహశీల్దార్ సురేంద్ర కు వినతిపత్రం అందజేశారు.

# నిరసనల వేళ పోలీసులు సంయమనం పాటించాలి



జులై 20న జరిగిన ‘మార్చ్ టు పార్లమెంట్’ ఆందోళనల సందర్భంగా తలెత్తిన ఉద్రిక్తతలపై సుప్రీం కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. నిరసనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ నేతృత్వంలోని ధర్మాసనం స్పష్టం చేసింది. రాళ్లు విసిరిన యువతపై కఠినంగా వ్యవహరించడం సరికాదని పేర్కొంది. పార్లమెంట్ వైపు దూసుకొచ్చిన వారిపై పోలీసులు తగిన జవాబుదారీతనం ప్రదర్శించలేదని పిటిషనర్ కోర్టుకు తెలిపారు. ఇలాంటి పరిస్థితులను ఎలా అదుపు చేయాలో పోలీసులకే బాగా తెలుసన్న ధర్మాసనం, శాంతియుత నిరసనలను ప్రోత్సహించాలని, పరిస్థితి చేయిదాటకుండా చూడాలని పేర్కొంది. ప్రభుత్వం దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుందన్న ధర్మాసనం, నిరసనకారుల సమస్యలను విని శాంతియుత మార్గాలను ప్రోత్సహించాలని సూచించింది. ఇదే అంశంపై నిర్వాహకులపై చర్యలు కోరుతూ దాఖలైన పిటిషన్‌ను ప్రధాన పిటిషన్‌తో ధర్మాసనం జత చేసింది.

“శాంతియుత ర్యాలీని ప్రోత్సహించడం ముఖ్యం. ఆందోళనల వేళ పోలీసులు, భద్రతా బలగాలు సంయమనం పాటించాలి. రాళ్లు విసిరిన యువతపై కఠినంగా వ్యవహరించవద్దు. యువత హింసకు పాల్పడకుండా ఉండేలా మనం జాగ్రత్తగా వ్యవహరించాలి. కౌన్సెలింగ్ ఇచ్చి శాంతింపజేయడమే ప్రభుత్వాల బాధ్యత. నిరసనకారుల సమస్యను వినడమే బలమైన ఆయుధం. ప్రభుత్వం వైపు నుంచి దూకుడు ప్రదర్శిస్తే సామాజికంగా హింస మరింత పెరుగుతుంది. దారితప్పిన మూకలు రాళ్లు రువ్వినా యువతను శాంతింపజేయడానికే చూడాలి. యువతకు కౌన్సెలింగ్ ఇవ్వాలి. యువత నిరసనలకు కారణాలను వినడమే అత్యంత శక్తిమంతమైన సాధనం. ప్రభుత్వం నుంచి వచ్చే తీవ్ర ప్రతిస్పందన సమాజంలో మంటలను మరింత పెంచుతుంది. వారి మాటలు వినండి, వారు ఎందుకు నినాదాలు చేస్తున్నారో అర్థం చేసుకోండి. అయితే, ఈ విషయాన్ని చట్టాన్ని అమలు చేసే సంస్థల విచక్షణకే వదిలేద్దాం. ఇలాంటి పరిస్థితులను ఎలా ఎదుర్కోవాలో వారికి మనకంటే బాగా తెలుసు.”

అంతకుముందు నిర్వాహకులపై చర్యలు కోరుతూ మనీష్ కుమార్ సోలంకి దాఖలు చేసిన పిటిషన్?పై ఆయన తరఫున న్యాయవాది రిజ్వాన్ అహ్మద్ హాజరై వాదించారు. “15 రోజులు గడిచిపోయాయి. మరి నిర్వాహకుల జవాబుదారీతనం సంగతేంటి? వారు ఒక ఛానల్ నుంచి మరో ఛానల్‌కు వెళ్తూ రెచ్చగొట్టే ప్రకటనలు ఇస్తున్నారు. ఈ ఉద్రిక్తతలను చల్లార్చడానికి నిరాకరిస్తున్నారు. నిన్న రాజస్థాన్‌లో రాళ్ల దాడి జరిగింది. ఇది చాలా ప్రమాదకరమైన సంప్రదాయానికి దారితీస్తుంది. రాజస్థాన్?లో జరిగిన నిరసనల్లో ఒక యువకుడు మరణించాడు. జాతీయ రాజధానికి సంబంధించిన విషయంలో ప్రభుత్వం అతిగా వెనక్కి తగ్గితే, అది రాజస్థాన్‌లో ఒక ఉదాహరణగా నిలవదా? అక్కడ కూడా విద్యార్థులకు అనుకూలంగా ప్రభుత్వం వెనక్కి తగ్గుతోంది. లఖ్?నవూలోని డిగ్రీ కళాశాల విద్యార్థులు ఏదైనా డిమాండ్‌తో బస్సులపై రాళ్లు రువ్వడం ప్రారంభిస్తే, ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం కూడా వెనక్కి తగ్గుతుందా?” అని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తప్పుడు వైఖరి అనుసరించిందన్న ఏకైక కారణంతో, రాళ్లు రువ్విన వారిని ఎలాంటి పరిశీలన లేకుండా శిక్ష నుంచి తప్పించకూడదని పిటిషనర్ తరఫు న్యాయవాది వాదించారు. “ఇది చాలా ప్రమాదకరమైన ఆనవాయితీ. మూడేళ్ల క్రితం రైతులు సింఘూ సరిహద్దు వద్ద ఇలానే చేశారు. రేపు ఆల్ఫా, బీటా, గామా, డెల్టా తరాల వారు వస్తారు. సింఘూ సరిహద్దులోని ప్రజలు ట్రాక్టర్లతో పార్లమెంటుకు వస్తారు. అక్కడ అనుమతి లేదు, పైగా నిర్వాహకులు 22 షరతులను ఉల్లంఘించారు. ప్రజాస్వామ్య దేవాలయమైన పార్లమెంటు వైపు నిరసనకారులు ర్యాలీగా వెళ్లడం సరికాదు. ఒకవేళ 500 మంది పార్లమెంటులోకి ప్రవేశించి ఉంటే, వారి వద్ద నాటు తుపాకులు లేదా నాటు బాంబులు లేవని ఎవరికి తెలుసు? ఒకవేళ వారు కాల్పులు జరిపి ఉంటే పరిస్థితి ఏమయ్యేది? వారు జాతీయ రహదారిపై, రైల్వే లైన్?పై ర్యాలీ చేయలేదు. వారు ప్రజాస్వామ్య దేవాలయం వైపు ర్యాలీగా వెళ్లారు. దీనికి అందరూ బాధ్యత వహించాలి.” అని న్యాయవాది అన్నారు.

నీట్ పేపర్ లీక్ నేపథ్యంలో విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా కోరుతూ జూలై 20న కాక్రోచ్ జనతా పార్టీ (సీజేపీ) ‘సంసద్ మార్చ్’ను చేపట్టింది. మార్చ్ సందర్భంగా రాళ్ల దాడి ఘటనలు జరగడంతో పోలీసులు ప్రతిచర్యలకు దిగారు. ఈ క్రమంలోనే పలువురు నిరసనకారులు, భద్రతా సిబ్బంది గాయపడ్డారు.

## ముఖ్యమంత్రి చంద్రబాబు ని వివాహ శుభకార్యానికి ఆహ్వానించిన ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పూల నాగరాజు






**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** గుంతకల్ నియోజక వర్గం గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం కుటుంబ సమేతంగా మరియు అనం తపురం జిల్లా అధ్యక్షులు పూల నాగరాజు వారి కుటుంబ సమేతంగా ఈరోజు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారాచంద్రబాబు నాయుడుని విజయవాడ నందు మర్యాదపూ ర్వకంగా కలిసి ఈనెల 30న జరగబోయే గుమ్మనూరు జయరాం. కుమార్తె మరియు పూల నాగ రాజు కుమారుడు వివాహ శుభకార్యానికి కుటుంబ సమేతంగా హాజరై నూతన వధూ వరులకు శుభాకాంక్షలు తెలియజేయాలని నారా చంద్ర బాబు నాయుడు ని ఆహ్వానించడం జరిగింది... ఈ కార్యక్రమంలో లిఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత గుత్తి మరియు పామిడి ఇన్చార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ లి మరియు పూల నాగరాజు కుటుంబ సభ్యులు మరియు గుమ్మనూరు జయరాం కుటుంబ సభ్యులు పాల్గొన్నారు...

## మాజీ ఎమ్మెల్సీ లక్ష్మీ శివకుమారి పరామర్శించిన గౌతు స్వామి..



**శంఖవరం: ఆగస్టు 5, (ప్రజా జ్యోతి న్యూస్ )**మాజీ ఎమ్మెల్సీ, వైసీపీ రాష్ట్ర అంగన్వాడీ వర్కింగ్ ప్రెసిడెంట్ అంగూరి లక్ష్మీ శివకుమారి భర్త బాలకృష్ణ ఇటీవల కన్నుమూయడంతో వారి కుటుంబ సభ్యులను వైసీపీ జిల్లా ఆర్.టి.ఐ అధ్యక్షులు గౌతు స్వామి పరామర్శించారు. బాలకృష్ణ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం లక్ష్మీ శివకుమారి మరియు కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైసీపీ రాష్ట్ర నాయకులు కాకి నాని తో పాటు పలువురు స్థానిక నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## యువతపై జరిగిన హింసకు అమిత్ షానే బాధ్యుడు

కేంద్ర హోం మంత్రి అమిత్ షాపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ. నిరసన చేస్తున్న యువతపై జరిగిన హింసకు అమిత్ షానే బాధ్యుడని దుయ్యబట్టారు. విద్యార్థులకు సంబంధించి ఏం జరిగిందో పార్లమెంటులో వివరించే ధైర్యం ఆయనకు లేదని విమర్శించారు. పేపర్ లీకేజీల సమస్యపై నిరసన తెలిపిన విద్యార్థులను కలిసిన కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఈ మేరకు వ్యాఖ్యానించారు. రాజ్యాంగం కోసం పోరాడి, భారతదేశ భావనను పరిరక్షించిన వేలాది మంది విద్యార్థులను చూసి గర్వంగా ఉందన్నారు. తమ భవిష్యత్తు కోసం, న్యాయమైన పరీక్షా విధానం కోసం విద్యార్థులు శాంతియుతంగా నిరసన తెలపడంలో ఎలాంటి తప్పులేదని, విద్యా వ్యవస్థలోని లోపాలను ప్రశ్నించడం నేరం కాదన్న రాహుల్, దిల్లీలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో తీవ్రంగా స్పందించారు.

“యువ నిరసనకారులతో మేము స్వేచ్ఛగా మాట్లాడాం. తమపై దాడి చేశారని, కొట్టారని, బెదిరించారని వారు నాతో చెప్పారు. నాకు వారిని చూసి చాలా గర్వంగా ఉంది. వారు చేసిన పనికి, అలాగే వారిలాగే వేలాది మంది యువ భారతీయులు చేసిన పనికి నేను చాలా గర్విస్తున్నాను. వారు రాజ్యాంగాన్ని కాపాడారు, ‘భారతదేశం’ అనే భావనను రక్షించారు, భారతదేశ భవిష్యత్తును కాపాడారు. లోపభూయిష్టంగా, కుప్పకూలే స్థితిలో, నిరుపయోగంగా ఉన్న విద్యావ్యవస్థపై ఫిర్యాదు చేయడం ఏమాత్రం నేరం కాదు. ఒకవేళ ఏమైనా చేయాల్సి ఉంటే, ఆ వ్యవస్థను మార్చాలి, సరిదిద్దాలి. వారు కోరింది కూడా సరిగ్గా అదే. వారు ఎలాంటి హింసకూ పాల్పడలేదు, దూకుడుగా ప్రవర్తించలేదు, అసభ్యంగా నడుచుకోలేదు. కానీ వారిపై దాడి చేశారు, కొట్టారు, బెదిరించారు. మహిళల ఇళ్లకు గుండాలను పంపడం, 15 ఏళ్ల చిన్నారిని బలవంతం చేసి క్షమాపణలు చెప్పించడం, ఆపై ఆ క్షమాపణను అంగీకరించడం పక్కా మూర్ఖత్వం. దాన్ని మేము అంగీకరించం. సరిగ్గా పనిచేసే విద్యావ్యవస్థ మాకు కావాలి. ప్రశ్నాపత్రాల లీకేజీలు ఆగాలి. ఈ దేశ భవిష్యత్తు అయిన ఈ యువతను గౌరవించాలి, రక్షించాలి. మీ అందరినీ చూసి నేను ఎంతగానో గర్విస్తున్నాను. ఈ పని చేసిన ప్రతి ఒక్క యువకుడిని చూసి గర్విస్తున్నాను. మీరు ఎలాంటి తప్పూ చేయలేదు. ఇక మీరు క్షమాపణ చెప్పాలనే ప్రశ్నే ఉత్పన్నం కాదు. మీరు ఎవరికీ క్షమాపణలు చెప్పాల్సిన అవసరం లేదు, ఎందుకంటే మీరు ఏ తప్పూ చేయలేదు.”“యువతిపై పెల్లెట్ గన్‌తో కాల్పులు జరిపిన వ్యక్తి. కొన్ని రోజుల క్రితం నేను మీడియా ముందు ఉంచిన యువకుడిపై పెల్లెట్ గన్‌తో కాల్పులు జరిపిన వ్యక్తి. అలాగే ఈ యువతికి వ్యతిరేకంగా పోలీసు యంత్రాంగాన్ని ఉసిగొల్పిన వ్యక్తి అమిత్ షానే. ఆయనే భారతదేశ హోం మంత్రి. ఆయన (షా) పార్లమెంటుకు రావాల్సిన కనీస మర్యాద కూడా పాటించడం లేదు. జరిగిన ఘటనపై స్పందించే కనీస మర్యాద, ధైర్యం ఆయనకు లేవు. ఇందులో రెండు అవకాశాలు ఉన్నాయి: ఒకటి, పిల్లలపై హింస జరిగిందన్న విషయం ఆయనకు తెలియకపోవచ్చు. అలా అయితే ఆయన అసమర్థుడు అనుకోవాలి. రెండోది యువతపై పెల్లెట్ గన్ కాల్పులు జరపాలని, హింసను ప్రేరేపించాలని ఆయనే ఆదేశించి ఉండవచ్చు. అలా అయితే ఆయన బాధ్యుడు (నేరస్థుడు) అవుతారు. ఏది ఏమైనప్పటికీ, దీనికి ఆయనే బాధ్యుడు.” అని రాహుల్ గాంధీ అన్నారు. సమర్థంగా పనిచేసే విద్యా వ్యవస్థ ఉండాలని, పరీక్షా పత్రాల లీకేజీలు ఆగిపోవాలని, అలాగే భవిష్యత్తును గౌరవించి కాపాడాలని గాంధీ పిలుపునిచ్చారు.

## మహిళా రిజర్వేషన్, డీలిమిటేషన్ బిల్లులపై ప్రత్యేక పార్లమెంట్ సమావేశాల్లేవ్

పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహిస్తారంటూ వస్తున్న వార్తలకు కేంద్ర ప్రభుత్వం తెరదించింది. మహిళా రిజర్వేషన్ బిల్లు, డీలిమిటేషన్ బిల్లులపై (నియోజకవర్గాల పునర్విభజన) చర్చించేందుకు ఆగస్ట్ 16– 18 తేదీల్లో స్పెషల్ సెషన్ నిర్వహించానున్నారనే ప్రచారాన్ని కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు ఖండించారు. అలాంటి ప్రతిపాదన ఏదీ ప్రభుత్వం వద్ద లేదని ఆయన బుధవారం రాత్రి స్పష్టం చేశారు. అదే విధంగా ప్రస్తుత పార్లమెంట్ వర్షాకాల సమావేశాల తేదీలను పొడిగించే అవకాశాలు కూడా లేవని రిజిజు వెల్లడించారు.

# కోలంకలో ఘనంగా ఉచిత పశువైద్య శిబిరంఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నిర్వహణ

**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు పిఠాపురం నియోజకవర్గం, పిఠాపురం మండలం కోలంక గ్రామంలో బుధవారం ఉచిత పశు వైద్య శిబిరం ఘనంగా జరిగింది. పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో పశుసంపదను పరిరక్షించడం, పశుపోషక రైతుల ఆదాయాన్ని పెంపొందించడమే లక్ష్యంగా ఈ శిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో నిపుణులైన వైద్య బృందం పశువులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, అవసరమైన మందులను పంపిణీ చేశారు. అలాగే పశుసంవర్ధక రంగంలో లాభాలు, పశువుల సంరక్షణపై రైతులకు ప్రత్యేక అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ.. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో రైతులు, పశు పోషకుల సంక్షేమం కోసం ప్రభుత్వం గ్రామస్థాయిలోనే ఇటువంటి శిబిరాలను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. రైతులకు అవసరమైన సేవలను మరింత విస్తృతంగా అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్





వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఏలేరు ప్రాజెక్టు వైస్ చైర్మన్ ఊట ఆది విష్ణు, రాష్ట్ర శెట్టిబలిజ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, జనసేన పార్టీ పిఠాపురం మండలం ఇన్‌చార్జ్ వెన్నా జగదీష్, అన్నవరం పాలక మండలి సభ్యుడు గంజి గోవిందరాజు పాల్గొన్నారు. అలాగే మార్కెట్ యార్డ్ డైరెక్టర్లు కేతిరెడ్డి గౌరీ నాగలక్ష్మి, రామిశెట్టి సూరిబాబు, కారపురెడ్డి వెంకటేష్, కొండపల్లి శివ, ఆది, మార్కెట్ యార్డ్ సెక్రటరీ ప్రమీల, సూపర్వైజర్ దేవి పాల్గొన్నారు. పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ మనోజ్ కుమార్, అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ డి.ఎస్. రమేష్ చందర్, మండల అసిస్టెంట్ వెటర్నరీ డాక్టర్ రంజిత్ సింగ్, కోలంక వెటర్నరీ డాక్టర్ హరీష్, కుమారపురం వెటర్నరీ డాక్టర్ లావణ్య, వెల్దుర్తి వెటర్నరీ డాక్టర్ రవీంద్రలతో పాటు కూటమి ప్రభుత్వ నాయకులు, జనసేన కార్యకర్తలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

## చంద్రబాబు పాలన రైతులకు హానికరం

పారిశ్రామిక రంగాలు.. అన్నింటిలోనూ విధ్వంసమే కనిపిస్తోంది. ఇంకా చంద్రబాబునాయుడు పరిపాలనలో పొద్దుట లేచినప్పటి నుంచి మనకు కనిపించేది ఏమిటి అంటే.. ఎవరైనా అన్యాయం అయిపోయిన పరిస్థితులలో ప్రశ్నిస్తే, అక్రమ కేసులు. అక్రమ అరెస్టులు. ఇవి మాత్రమే చంద్రబాబునాయుడు పరిపాలనలో మనకు కనిపిస్తాయి. చంద్రబాబు పార్టీ అంటే వెన్నుపోటు పార్టీ. ఈ వెన్నుపోటు పార్టీ వల్ల రాష్ట్రానికి, ప్రజలకు బాధ తప్ప ఇంకేమైనా ఉందా అని అడుగుతున్నారు. రాష్ట్రంలో ఇవాళ వ్యవసాయ రంగాన్ని తీసుకోండి. 67 శాతం జనాభా వ్యవసాయం మీద ఆధారపడి ఉన్న నేపథ్యంలో 26 నెలలు కనీసం ఏ పంటకైనా కూడా గిట్టుబాటు ధరలు వచ్చాయా అని అడుగుతున్నాను. 26 నెలలుగా వరి, మొక్కజొన్న, అరటి, కొబ్బరి, పత్తి, పెసర్లు, సజ్జలు, మిర్చి, పొగాకు, టమోటా, చీనీ పంటకు కానీ.. చివరకు మామిడి రైతులకు కూడా గిట్టుబాట్యు ధర రాని పరిస్థితి. ఇవాళ ఇక్కడికి వచ్చి నేను పొగాకు రైతుల ఆక్రందనల మధ్య నిలబడి ఉన్నా. ఈ పొగాకు రైతులు సంబంధించిన పంటను తీసుకున్నా, ఇవాళ కనిపిస్తున్నది ఏమిటి అని అంటే సంక్షోభమే. రైతులు ఇవాళ రోడ్డు ఎక్కుతున్న పరిస్థితి కనిపిస్తోంది. ఆత్మహత్య చేసుకున్నా కనీస పరామర్శ లేదు. నా కళ్ల ఎదుటే జంగారెడ్డిగూడెం సమీపంలోని బుట్టాయిగూడెం మండలానికి చెందిన వెంకటేశ్వరరావుగారి కుటుంబం నిలబడి ఉంది. పది ఎకరాల్లో సాగు చేసి, గిట్టుబాటు ధర రాక, పంటను అమ్ముకోలేక ఆ రైతు ఆత్మహత్య చేసుకున్నాడు. ఆయన భార్య ఈ రోజు నా ఎదుట నిలబడి ఉంది. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి ఒక్క ఎంపీ కానీ, ఒక్క ఎమ్మెల్యే కానీ, ఒక్క మంత్రి కానీ వెళ్లలేదు. రైతులు తీవ్రంగా నష్టపోతున్నా కనీసం పరామర్శ కూడా చేయని ప్రభుత్వం ఇది. నాడు పొగాకుకు అత్యధికంగా రూ.411. ఇప్పుడు కేవలం రూ.214 మాత్రమే. ఒక్కసారి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో పరిస్థితిని గుర్తు చేసుకుందాం. 2023--24లో రాష్ట్రవ్యాప్తంగా ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలు కలిపి పొగాకు సగటు ధర కిలోకు రూ.289 లభించింది. అత్యధిక ధర కిలోకు రూ.411 వరకు నమోదైంది. ఇవి నేను చెబుతున్న లెక్కలు కావు. కేంద్ర ప్రభుత్వానికి చెందిన ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో (పీఐబీ) 2025, జనవరి 1న అధికారికంగా విడుదల చేసిన గణాంకాలు ఇవి. ఇప్పుడు పరిస్థితి ఏమిటని చూస్తే.. ఉత్తరాది, దక్షిణాది ప్రాంతాలు కలిపి రాష్ట్రంలో పొగాకు కిలో సగటు ధర కేవలం రూ.214 మాత్రమే. అంటే ఒకప్పుడు రూ.289 వచ్చిన చోట ఇప్పుడు రూ.214 మాత్రమే వస్తోంది. అంటే ప్రతి కిలోపై రైతు సుమారు రూ.75 నష్టపోతున్నాడు. ఇదే ఉత్తరాది ప్రాంతంలో, ఇదే దేవరపల్లి ప్రాంతంలో, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో 2023--24లో పొగాకు కిలో సగటు ధర రూ.326 ఉండేది. ఇప్పుడు అదే ప్రాంతంలో ఆ సగటు ధర కేవలం రూ.236కి పడిపోయింది. రైతులు నమ్మి పంట వేస్తే, ప్రభుత్వం ఇచ్చిన హామీలు ఏమయ్యాయి?. టొబాకో బోర్డు లిఖితపూర్వకంగా 142 మిలియన్ కిలోల పొగాకును కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చింది. ఆ హామీని నమ్మి రైతులు పంట వేశారు. కానీ చివరకు కొనుగోలు చేసింది కేవలం 47.3 మిలియన్ కిలోలు మాత్రమే. అంటే హామీ ఇచ్చిన పరిమాణంలో కేవలం 33 శాతం మాత్రమే కొనుగోలు చేశారు. 105 రోజుల వేలం ప్రక్రియ ముగిసిపోయినా రైతుల వద్ద ఇంకా పెద్ద మొత్తంలో పొగాకు నిల్వలు ఉన్నాయి. ఇది రైతులకు ఎంతటి దుర్భర పరిస్థితిని తీసుకొచ్చిందో అర్థం చేసుకోవచ్చు అని అన్నారు.

## విశాఖ సమగ్రాభివృద్ధికి మైక్రో ప్లానింగ్

అవకాశం ఉందని అధికారులు వివరించారు. ప్రైవేట్ రంగం నుంచి రూ. 5.30 లక్షల కోట్ల పెట్టుబడులు, అలాగే రూ. 3.50-4 లక్షల కోట్ల మేర ప్రభుత్వ ప్రాజెక్టుల కోసం ఖర్చు చేయాల్సి వస్తుందని అధికారులు ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే గూగుల్ ఏఐ డేటా సెంటర్, ఆర్సెల్లార్ నిప్పన్ స్టీల్ ప్లాంట్ వంటివి విశాఖ, ఉత్తరాంధ్ర కేంద్రంగా వచ్చిన అంశాన్ని అధికారులు ఈ సందర్భంగా ప్రస్తావించారు.

# రాష్ట్రం నష్టాల నుంచి అభివృద్ధి వైపుకు

**లింగాలదిన్నే గ్రామంలో ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో ...యువ నాయకులు సతీష్ నాయుడు మండల అధ్యక్షులు చూడి సురేష్ నాయుడు క్లస్టర్ చంద్రన్న...**

**కౌతాళం,ఆగష్టు 05 ప్రజా జ్యోతి** బుధువారం రోజున మంత్రాలయం నియోజకవర్గం కౌతాళం మండలం లింగలదిన్నే గ్రామం నందు కూటమి ప్రభుత్వం ఆదేశానుసారం ఇంచార్జీ ఎన్.రాఘవేందర్ రెడ్డి పిలుపు మేరకు మండల అధ్యక్షులు సురేష్ నాయుడు అధ్యక్షతన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి లబ్ధిదారున్ని ఈ రెండేళ్ల సుపరిపాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ అభివృద్ధి గురించి అడిగి తెలుసుకుంటూ, రాష్ట్రం గత ప్రభుత్వం నాశనం చేసిందని, నేడు చంద్రబాబు దూరదృష్టితో రాష్ట్రం అభివృద్ధి లో ముందుకెళ్తుందని తెలియజేస్తూ గ్రామ సమస్యలను అడిగితెలుసుకున్నారు. తక్షణమే గ్రామ సమస్యలను సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారం చేసే దిశగా కూటమి



ప్రభుత్వం అడుగులు వేస్తుందని గ్రామ ప్రజానీకానికి హామీ ఇవ్వడం జరిగినది. కార్యక్రమంలో గ్రామ నాయకులు గోవిందప్ప,మారెప్ప, వెంకటేశు,నరసప్ప, మహేష్, శ్రీకాంత్ బసవ,చెన్న బసవ,నాగేష్,మారేష్, పంపా మొదలగు తెలుగు యువత పాల్గొనడం జరిగినది.

# నవజాత శిశువుకు తల్లిపాలే తొలి టీకా

**అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధ**
**ఆరు నెలల పాటు కేవలం తల్లిపాలే ఇవ్వాలి**
**గుండాల కాలనీలో ఘనంగా తల్లిపాల వారోత్సవాలు**

**ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** నవజాత శిశువుకు తల్లిపాలే తొలి టీకా అని, పుట్టిన నాటి నుండి మొదటి ఆరు నెలల పాటు శిశువుకు కేవలం తల్లిపాలు మాత్రమే పట్టాలని అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధ స్పష్టం చేశారు. సీడీపీవో అరుణ ఆదేశాల మేరకు, పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల కాలనీ అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూపర్‌వైజర్ రాధ మాట్లాడుతూ... తల్లిపాలు బిడ్డలో రోగనిరోధక శక్తిని పెంచడమే కాకుండా ఆస్తమా, అలెర్జీలు, మధుమేహం, రక్తపోటు, రక్త క్యాన్సర్, ఎదుగుదల లోపం వంటి తీవ్రమైన వ్యాధుల నుండి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. తల్లిపాలకు ప్రత్యామ్నాయంగా ఇతర పాలు ఇవ్వడం వల్ల పసికందులకు శ్వాసకోశ సమస్యలు, ఎదుగుదల లోపాలు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. బిడ్డ



గుండాల కాలనీలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన ర్యాలీలో పాల్గొన్న అంగన్వాడీ సిబ్బంది, గర్భిణీలు, బాలింతలు.



గుండాల అంగన్వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణీలు, బాలింతలకు అవగాహన కల్పిస్తున్న అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధ.

ఆరోగ్యానికే కాకుండా బాలింతల ఆరోగ్యానికి కూడా తల్లిపాలు ఇవ్వడం ఎంతో శ్రేయస్కరమని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తోట శశికుమార్, ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జి. పుష్పవతి, టి. సుభద్ర, ఎన్. సరోజిని, కె. శ్రావణి, అంగన్వాడీ సహాయకురాళ్లు ఎస్. మంజుల, జి. మహేశ్వరి, ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, జయ, ఆశా వర్కర్ కె. కమలతో పాటు పెద్ద సంఖ్యలో గర్భిణులు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# యువతే కాంగ్రెస్ భవిష్యత్తు రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధాని ఎం.ఎం.పల్లం రాజు

**శంఖవరం ఆగస్టు 5 (ప్రజా జ్యోతి న్యూస్)**యువతే కాంగ్రెస్ కు భవిష్యత్తు అని రాబోయే రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రిని పల్లం రాజు అన్నారు కాకినాడ జిల్లా డిసిసి ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు మాదేపల్లి సత్యానందరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులు, మాజీ కేంద్ర మంత్రివర్యులు శ్రీ ఎం.ఎం.పల్లం రాజు మాట్లాడుతూ రానున్న రోజుల్లో జెన్ జెడ్ యువత కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. 1997 నుండి 2012 వరకు జన్మించిన యువత దేశ జనాభాలో 35 శాతం ఉన్నారని, పార్టీ విజయాన్ని నిర్ణయించేది వీరేనని స్పష్టం చేశారు. జిల్లాలోని ఏడు నియోజకవర్గాల్లో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని, దీనికి అందరూ సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కేంద్రంలో రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ప్రధానమంత్రి అవుతారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మల్లిపూడి రాంబాబు, కాకినాడ సిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెక్క నూకరాజు, ప్రత్తిపాడు నియోజకవర్గ ఇంచార్జ్ ఉమ్మిడి వెంకట్రావు, పెద్దాపురం నియోజకవర్గ ఇంచార్జ్ మలకల సూరిబాబు, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు దరణాల కోట శ్రీను, జిల్లా ఎస్.సి సెల్ అధ్యక్షులు ముయ్యేటి సూర్యప్రకాశరావు, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు రామకుర్తి సూర్యనారాయణ, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుముల





రాజా, ప్రత్తిపాడు మండల అధ్యక్షులు దొడ్డిపట్ల సుబ్బరాజు, సమన్వయ కమిటీ సభ్యులు ఆలేటి అనిల్ కుమార్, పెదిరెడ్డి వీరబాబు తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఉప్పరాహాల్ గ్రామంలో డోర్ టూ డోర్ టీడీపీ కార్యక్రమం



**కౌతాళం ఆగష్టు 05 ప్రజా జ్యోతి** కుటామి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు అయిన సందర్భంగా డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు మరియు యువ నాయకులు నారా లోకేష్ మరియు టిడిపి మంత్రాలయం ఇంచార్జ్ రాఘవేంద్ర రెడ్డి మరియు జిల్లా ఉపాధ్యక్షులు చూడి ఉలిగయ్య మరియు కౌతాళం మండలం అధ్యక్షుడు సురేష్ నాయుడు ఆదేశాల మేరకు ప్రభుత్వం చేపట్టిన డోర్ టు డోర్ కార్యక్రమాన్ని బుధువారం రోజున ఉప్పరహల్ గ్రామంలో 175 బూత్ లో డోర్ 2 డోర్ కార్యక్రమనికి 100 శాతం పూర్తి చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షుడు ఈరన్న,తెలుగు తమ్ముళ్లు కరియప్ప బీరుమల్ల,యువ నాయకులు రంగస్వామి, సురేష్, వీరేష్,అయ్యప్ప, అనంత్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## కౌతాళంలో ఎబివిపి ఆధ్వర్యంలో విజయవంతంగా కళాశాలలో బంద్



**కౌతాళం, ఆగష్టు 05 ప్రజా జ్యోతి** ఆంధ్రప్రదేశ్లో రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పడినటువంటి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిల భారత విద్యార్థి పరిషత్ కళాశాలల బందుకు పిలుపునివ్వడం జరిగింది. ఈ సందర్భంగా కౌతాళం మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు కళాశాలలను విజయవంతంగా బంద్ చేయడం జరిగిందని మంత్రాలయం బాగ్ కన్వీనర్ వై శివాజీ తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులకు సరైన సౌకర్యాలు,విద్యా విధానం అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం వెనకబడిందని తెలిపారు. కావున తక్షణమే విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అఖిలభారత విద్యా పరిషత్ బంద్ కు పిలుపునివ్వడం జరిగింది. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఈ ధర్నాలు మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌతాళం కన్వీనర్ బి.ఎంకన్న మరియు కళాశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## టీడీపీ సమస్యల పరిష్కారమే లక్ష్యం బచ్చల వీర ప్రతాప్



**ప్రొద్దుటూరు,ఆగస్టు05 ( ప్రజా జ్యోతి )** ప్రొద్దుటూరు ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి ఆదేశాల మేరకు గోపవరం పంచాయతీ పరిధిలోని 219వ బూత్‌లో బుధవారం టీడీపీ నాయకులు ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. అలాగే ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి టీడీపీ ప్రభుత్వం కట్టుబడి ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుడు బచ్చల వీర ప్రతాప్ పాల్గొని ప్రజలతో మమేకమై వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శెట్టి, అన్నన్న, ఆర్ఎంపీ శివ, పెద్దోళ్లు, రాముడు, మధు, చిన్నోళ్లు, రమణ, అక్బర్, శ్రీను, మాధవ్, శరత్ తదితరులు పాల్గొన్నారు.

## అపోహలు వద్దు

గోదావరి పుష్కరాల్లో రాష్ట్ర, దేశ, విదేశీ భక్తులు అధిక సంఖ్యలో వచ్చి పుష్కర పుణ్య స్నానాలు ఆచరించే విధంగా తగిన కార్యాచరణ ఉండాలని సీఎస్ ఆదేశించారు. భక్తుల రద్దీ నిర్వహణ, స్నాన ఘట్టాల వారీగా తగిన ఏర్పాట్లు అవసరమన్నారు. వివిధ పీఠాధిపతులు, మఠాధిపతులు, ప్రముఖ స్వామీజీలు, ప్రముఖ ప్రవచన కర్తలను స్వయంగా కలిసి వారి సూచనలు, సలహాలను తీసుకుని పుష్కరాల సమర్థ నిర్వహణకు తోడ్పడాలని ఆదేశించారు. వారి సూచనలను, సలహాలను పుష్కరాల కమ్యూనికేషన్ ప్లాన్‌లో పొందుపరచాలన్నారు. వాహనం దిగిన తర్వాత ఆయా స్నాన ఘట్టాల వరకు ఎంత దూరం నడవాలనే దానిపై కూడా స్పష్టంగా బోర్డులు ఉండాలన్నారు. గోదావరి నది వెంబడి ఏ స్నాన ఘట్టంలోనైనా పుష్కర స్నానం చేసినా పుణ్యం వస్తుందని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించడం ద్వారా వారిలో విశ్వాసాన్ని కలిగించాలని చెప్పారు. కేవలం ఫలానా స్నాన ఘట్టంలో స్నానం ఆచరిస్తేనే పుణ్యం వస్తుందనే అపోహను ప్రజల్లో తొలగించాలని సూచించారు.

భక్తుల రద్దీ పెరిగే అవకాశం

భక్తుల రద్దీ నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని, ముఖ్యంగా రైలు, రోడ్డు మార్గాల్లో లక్షల్లో తరలి వచ్చే భక్తుల క్రమబద్ధీకరణకు నిర్దిష్ట చర్యలు చేపట్టాలని ప్రతిపాదించారు. గోదావరి పుష్కరాల ప్రత్యేక అధికారి, వైద్య ఆరోగ్యశాఖ కార్యదర్శి జి.వీరపాండ్యన్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇస్తూ గత పుష్కరాలకు సుమారు 4.80 లక్షల మంది భక్తులు వచ్చారన్నారు. రానున్న పుష్కరాలకు ఆ సంఖ్య రెట్టింపు అయ్యే అవకాశం ఉందన్నారు. పోలవరం, ఏలూరు, తూర్పు, పశ్చిమ గోదావరి, కాకినాడ, బీ.ఆర్. అంబేద్కర్ కోనసీమ 6 జిల్లాల్లో రూ. 3,161 కోట్ల అంచనాలో 21 శాఖల ద్వారా 4,695 వివిధ పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇప్పటికే రూ. 60 కోట్ల పనులు మొదలయ్యాయని చెప్పారు. ఇకపై గోదావరి పుష్కరాల ఏర్పాట్లకు సంబంధించి ప్రతి 15 రోజులకు ఒకసారి అధికారులు అందరితో సమీక్ష నిర్వహించడం జరుగుతుందని వివరించారు.

# పెచ్చులూడి పడుతున్న వెలుగు కార్యాలయం

- భయాందోళనలో అధికారులు సిబ్బంది శంకుస్థాపనలకే పరిమితమైన శిలాఫలాకలు
- సొంత కార్యాలయం లేకపోవడంతో అధికారులకు తప్పని అవస్థలు
- శిథిల స్థితిలో ఉన్న ఓ గదిలో కొనసాగుతున్న వెలుగు సేవలు
- అధికారులు స్పందించి భవన నిర్మాణం చేపట్టాలని అధికారులు ,సిబ్బంది డిమాండ్




**పొందూరు ,ప్రజాజ్యోతి న్యూస్ :**ఏ క్షణం ఏం జరుగుతోంది అని బిక్కుబిక్కుమంటూ పొందూరు మండల వెలుగు కార్యాలయం అధికారులు సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారు. వేలాది మంది డ్వాక్రా మహిళలకు సేవలందించే ఆ వెలుగు కార్యాలయం పరిస్థితి దయనీయంగా మారింది. సొంత కార్యాలయం లేకపోవడంతో ఎంపిడిఓ కార్యాలయ ప్రాంగణంలో ఓ గదిలోనే కార్యకలాపాలు కొనసాగిస్తున్నారు. అయితే ఆ గది కూడా శిథిలావస్థకు చేరుకోవడంతో అధికారులు సిబ్బంది సమావేశాలకు వచ్చే మహిళలు భయాందోళనకు గురి అవుతున్నారు .ఎప్పుడు పై కప్పు ఊడి పైన పడుతుందా అంటూ బిక్కుబిక్కుమంటూ విధులు నిర్వహిస్తున్నారు. వర్షాలు పడిన సమయంలో వర్షం నీరు గదిలోకి చేరి కంప్యూటర్లు ఫైల్స్ తడిచిముద్దవుతున్నాయి. కార్యాలయం నిర్మాణం కొరకు ఇప్పటికే రెండు సార్లు శంకుస్థాపనలు జరిగిన అది కేవలం శిలాఫలకాలకు మాత్రమే పరిమితమైంది. 2011లో అప్పటి ఎమ్మెల్యే బొడ్డేపల్లి సత్యవతి, 2014లో ప్రభుత్వ విప్ కూన రవికుమార్ శంకుస్థాపన చేసినప్పటికీ ఆ సమయంలో ఎన్నికల కోడ్ అమలులోకి రావడంతో నిర్మాణా పనులు పిల్లర్ల వరకే పరిమితయ్యాయి. ఆ తర్వాత అధికారం చేపట్టిన గత వైఎస్సార్సీపీ ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ భవన నిర్మాణం పనులను విస్మరించారు. దీంతో ఏపియం లు గురుగుబెల్లి శ్యామలరావు , ఆర్ రామ్మూర్తి ఎన్ని సార్లు ఉన్నత అధికారులకు సమస్యను పట్టించుకోవట్లేదంటూ సిబ్బంది ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.స్థానిక ఎమ్మెల్యే కూన రవికుమార్,జిల్లా ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి మిగతా పనులను త్వరగతిన పూర్తి చేసి వెలుగు కార్యాలయాన్ని త్వరగా నిర్మించాలని అధికారులు ,సిబ్బంది కోరుతున్నారు.






# లంపి వైరస్ నివారణకు పశువులకు వ్యాక్సినేషన్ చేసిన డాక్టర్ మంజుల



**ఎమ్మిగనూరు, ఆగస్టు 05(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలోని కడివెళ్లి గ్రామంలో పశువులకు లంపి స్కిన్ డిసీజ్ వ్యాధి సోకకుండా ముందస్తు చర్యల్లో భాగంగా 400 పశువులకు వ్యాక్సినేషన్ కార్యక్రమం నిర్వహించారు. పశువైద్యాధికారి డాక్టర్ మంజుల ఆధ్వర్యంలో పశువులకు లంపి వైరస్ వ్యాక్సిన్ వేశారు.ఈ సందర్భంగా డాక్టర్ మంజుల మాట్లాడుతూ.. రైతులు తమ పశువుల్లో లంపి స్కిన్ డిసీజ్ వ్యాధి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప పశు వైద్యశాలకు తీసుకువచ్చి వైద్య సేవలు పొందాలని సూచించారు. వ్యాధి సోకకుండా ముందస్తుగా పశువులకు వ్యాక్సినేషన్ వేయించుకోవాలని రైతులకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో పి. నబీసాబ్, ఏహెచ్ఏ సోగనూరు నవీన్ కుమార్, ఈహెచ్ కందనాతి తదితరులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# బేతంచర్ల కేజీబీవీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే కోట్ల



**బేతంచర్ల:ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)** బేతంచర్ల పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని (కేజీబీవీ) డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల ఆరోగ్య పరిస్థితితో పాటు వారికి అందిస్తున్న మధ్యాహ్న భోజనం నాణ్యతను పరిశీలించారు.వంటశాలలో ఆహారం తయారు చేస్తున్న విధానం, పరిశుభ్రత, విద్యార్థులకు వడ్డిస్తున్న భోజనం రుచి, నాణ్యతపై ఎమ్మెల్యే స్వయంగా ఆరా తీశారు. అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారికి అందుతున్న సౌకర్యాలు, భోజనం నాణ్యతపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన భోజనం, స్వచ్ఛమైన తాగునీరు నిరంతరం అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు, సిబ్బందికి ఎమ్మెల్యే ఆదేశించారు. విద్యార్థుల శ్రేయస్సే ప్రభుత్వ ప్రాధాన్యమని, వారి సంక్షేమం కోసం అవసరమైన అన్ని చర్యలు చేపడతామని ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి తెలిపారు.ఈ తనిఖీలో మున్సిపల్ కమిషనర్ హరిప్రసాద్, సీఐ డి. వెంకటేశ్వరరావు, అడ్వకేట్ భాస్కర్ రెడ్డి, మండల కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య, పట్టణ కార్యదర్శి బుగ్గన ప్రసన్న లక్ష్మి, టిడిపి నాయకులు జాకిరిల్లా బేగ్, భీమేశ్వర్ రెడ్డి, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగమోహన్, బీజేపీ నాయకుడు రమేష్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

# తెదేపాతోనే రాష్ట్రాభివృద్ధి సాధ్యం

## ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి

**బేతంచెర్ల:ఆగస్టు 5,(ప్రజా జ్యోతి)**రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తూ, సంక్షేమం--అభివృద్ధి అనే రెండు చక్రాలపై కూటమి ప్రభుత్వం సమర్థవంతంగా పాలన సాగిస్తోందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి అన్నారు. ప్రజలకు ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించేందుకు చేపట్టిన 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమంలో భాగంగా బుధవారం బేతంచెర్ల పట్టణంలోని 11, 12 వార్డుల్లో ఆయన విస్తృతంగా పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రజలను ఆప్యాయంగా పలకరించి, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు. ప్రజల సమస్యలను స్వయంగా తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, గత ప్రభుత్వ పాలనలో రాష్ట్రం తీవ్ర ఆర్థిక ఇబ్బందులు, భారీ అప్పుల భారాన్ని ఎదుర్కొన్నప్పటికీ, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టడంతో పాటు అన్ని రంగాల్లో అభివృద్ధిని వేగవంతం చేస్తోందన్నారు. సంక్షేమ పథకాల అమలులోనూ ఎలాంటి రాజీ లేకుండా ప్రజల సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. జంగాలపేట కాలనీలో స్థానిక మహిళలు తమకు తాగునీరు పది రోజులకు ఒకసారి మాత్రమే వస్తోందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. దీంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కనీసం మూడు లేదా నాలుగు రోజులకు ఒకసారి నీటి సరఫరా జరిగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. వారి సమస్యను ఓర్పుగా విన్న ఎమ్మెల్యే సంబంధిత అధికారులతో మాట్లాడి త్వరితగతిన పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అదే రోజు బేతంచెర్ల మండలంలోని కొమ్మూరు కొట్టాల, ఆర్ఎస్ రంగాపురం గ్రామాల్లో కూడా మండల టీడీపీ కన్వీనర్ ఉన్నం ఎల్ల నాగయ్య ఆధ్వర్యంలో 'ఇంటింటికి తెలుగుదేశం' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే గ్రామస్థులతో సమావేశమై ప్రభుత్వ కార్యక్రమాలను వివరించారు. పార్టీ కార్యకర్తలు ప్రజలకు మరింత చేరువై ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రతి ఇంటికీ తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. ప్రజల విశ్వాసమే తెలుగుదేశం పార్టీకి అతిపెద్ద బలమని, ప్రజల ఆశయాలకు అనుగుణంగా ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీఐ డి. వెంకటేశ్వర రావు, మున్సిపల్ కమిషనర్ హరి ప్రసాద్ అబ్జర్వర్ గోవర్ధన్ రెడ్డి, పట్టణ అధ్యక్షురాలు బుగ్గన ప్రసన్న లక్ష్మి, భీమేశ్వర్ రెడ్డి, బుగ్గన ప్రభాకర్ రెడ్డి, కర్నూలు అడ్వకేట్స్ భాస్కర్ రెడ్డి, కృష్ణ వర్ధన్ రెడ్డి, తిరుమలేశ్ చౌదరి , బండి కాటి వెంకటేశ్వర్ రెడ్డి,



ఉన్నం సుధాకర్, 10 వార్డ్ కౌన్సిలర్ రామాంజనేయులు, నంద్యాల జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి లోడ్డ శేఖర్ టిడిపి నాయకులు వారాల రాముడు, లొడ్డ రామమద్దయ్య, మోహన్ గౌడ్, మేకల నాగరాజ్, రూబెన్, బీజేపీ జిల్లా కార్యదర్శి నాగ మోహన్, బిజెపి నాయకుడు రమేష్ రాయల్ నల్లారెడ్డి, పొట్టల శివ నారాయణ వల్లంపాడు వెంకటేశ్వర్లు, జమ్ములయ్య, మరికుంట మాధవ్ విద్యుత్ శాఖ అధికారి శ్రీనివాసులు ఆర్ డబ్ల్యు ఏ ఈ రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు దాసరి సుధీర్ నందకుమార్ శివ నాగయ్య వారాల చిన్న మద్దిలేటి స్వామి వారాల లక్ష్మమ్మ అమ్మకు దాడు మరియమ్మ వలసెల రామకృష్ణ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఎల్ నినో ప్రభావం మరియు తక్కువకాల పంటల సాగుపై శాస్త్రవేత్తలు సూచన

**నెలలోని తేమను కాపాడుకోండి**

**క్షేత్ర స్థాయిలో శాస్త్రవేత్తలు పంటల పరిశీలన – రైతులకు సూచనలు**



**కంబదూరు ఆగస్టు 05:(ప్రజా జ్యోతి)న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండలంలోని గొల్లపల్లి, కర్తనపర్తి, అండే పల్లి మరియు మర్రిమాకులపల్లి గ్రామాలలో శాస్త్రవేత్తల బృందం పర్యటించి క్షేత్రస్థాయిలో పొలాలను సందర్శించి రైతులకు ఎల్ నినో ప్రభావం నుండి పంటలను కాపాడుకునే సలహాలను, సూచనలను అందించడం జరిగింది అని వ్యవసాయ అధికారి మహేష్, తెలిపారు.శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్ మాట్లాడుతూ ప్రస్తుతం మండలంలో కంది, ఆముదం, వేరుశనగ, పత్తి, పంటల సాగు చేశారన్నారు.వర్ష భావ పరిస్థితుల నుండి పంటలను కాపాడేందుకు పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 ఎకరానికి ఒక కేజీ చొప్పున పిచికారి చేయాలని సూచించారు. కంది పంటలో నెలలో తేమను కాపాడుకోవడానికి మట్టిని మొదలులో ఎగదోయాలని,కలుపు మొక్కలను తొలగించి నెలలో తేమను కాపాడుకోవాలని తెలియచేయడం జరిగింది.పంటల సాగు చేయని రైతులు ప్రస్తుతం వచ్చే వర్షానికి తక్కువ కల పంటలను అనగా పెసర సజ్జ,జొన్న , ఉలవ సాగు చేయాలని తెలిపారు.భూమి ఉష్ణోగ్రతను తగ్గించడానికి ఏదో ఒక పంటతో భూమిని కప్పి ఉంచాలని తెలిపారు అనంతరం రైతులతో కలిసి పంటలను పరిశీలించారు.ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో విత్తన గుళికలు చేసుకొని విత్తుకోవడం వలన మొక్కలకు బెట్ట పరిస్థితులు తట్టుకుంటాయని తెలియచేయడం జరిగింది.ప్రధాన మంత్రి ఫసల్ బీమా పథకం కింద కంది, మొక్కజొన్న, వరి, ఆముదం మరియు ఎండు మిరప పంటలకు బీమా చేసుకొనుటకు ఈ నెల 15 వరకు మాత్రమే సమయం ఉన్నది కాబట్టి రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శాస్త్రవేత్తలు మల్లికార్జున, హరిణి, నాగేశ్వరి, ఉషశ్రీ మరియు రైతు సేవ కేంద్ర సిబ్బంది సునీల్ నాయక్, అంజనప్ప, మౌనిక, శ్రావణి మరియు రైతులు పాల్గొన్నారు.

# కూటమి పాలనలో రాష్ట్రం ప్రగతి పథంలో అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం

**దొంతు మంగేశ్వరరావు**

**గౌరీదేవిపేటలో ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ ప్రచారం**

**ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమం దిశగా ముందుకు తీసుకెళ్తోందని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం పిలుపు మేరకు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలు, రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీషదేవి భాస్కర్ సూచనలతో ఎటపాక మండలంలోని గౌరీదేవిపేట గ్రామపంచాయతీలో బుధవారం ఇంటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దొంతు మంగేశ్వరరావు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలకు ప్రజల నుంచి విశేష ఆదరణ లభిస్తోందన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటోందని తెలిపారు. ముఖ్యంగా సూపర్ సిక్స్ పథకాల పట్ల ప్రజల్లో రోజురోజుకూ ఆదరణ పెరుగుతోందని, ప్రభుత్వం పారదర్శకంగా, ప్రజాకేంద్రితంగా పాలన సాగిస్తోందన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధితో పాటు సంక్షేమ పథకాల అమలుకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటిని సందర్శించి, కూటమి ప్రభుత్వం రెండేళ్లలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు సంక్షేమ పథకాలు, ప్రజలకు అందించిన సేవలను వివరించినట్లు తెలిపారు. ప్రజలు ప్రభుత్వ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేస్తూ తమ అభిప్రాయాలను వెల్లడించారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఉలవల శివకనకరాజు, మాజీ ఉపసర్పంచ్ మడకం నరసింహారావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు అమరవరపు రాము, చంద్రు రాజా, బుడిపిటి కృష్ణార్జునరావు, గవ్వల వెంకటేష్, మార్త చంటి, కాచర్ల మల్లేశ్వరావు, మల్లెల లక్ష్మణరావు, దార భరత్, ముక్కెర భద్రరావు, ములకలపల్లి నితిన్, మల్లెల సాయి, కొరకాసుల పండు తదితరులు పాల్గొన్నారు.



గౌరీదేవిపేటలో నిర్వహించిన ఇటింటికి తెలుగుదేశం డోర్ టు డోర్ కార్యక్రమంలో పాల్గొన్న ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు మరియు టీడీపీ నాయకులు.

# విధుల్లో నిర్లక్ష్యం చేసిన అటవీ అధికారి సస్పెన్షన్..



**వేలేరుపాడు : 05 ఆగస్ట్ వేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ )** ఏలూరు జిల్లా కుక్కునూరు అటవీ రేంజ్ పరిధిలోని వేలేరుపాడు మండలంలోని రుద్రమకోట బీట్ అటవీ ప్రాంతాలలో విధుల పట్ల నిర్లక్ష్యం చేసిన బీట్ ఆఫీసర్ ను సస్పెండ్ చేస్తూ జిల్లా అటవీశాఖ అధికారి వెంకట సందీప్ రెడ్డి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు.ఇటీవల రుద్రమ కోట బీట్ పరిధిలోని పోచారం గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలోనూ, చింతలపాడు గ్రామ సమీపంలోని అటవీ ప్రాంతంలో నూతనంగా 30 – 40 ఎకరాలపైనే కొత్త పోడు నరికి అటవీ భూమిని ఆక్ర మించేందుకు కొందరు యత్నించారు. ఘటనకు సంబంధించిన సమాచారాన్ని ఉన్నతాధికారులకు సకాలంలో అందించకపోవడం, విధుల్లో నిర్లక్ష్యం వంటి కారణాలతో ఈ బీట్ లో విధులు నిర్వహిస్తున్న బీట్ అధికారిపై ఈ చర్యలు తీసుకున్నట్లు ఆయన వెల్లడించారు.

# కుటుంబ సమేతంగా కనకదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మరియు పూల నాగరాజు



**ప్రజా జ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** ఈరోజు విజయవాడ నందు ప్రసిద్ధి చెందిన శ్రీ కనకదుర్గమ్మను లిగుంతకల్ నియోజకవర్గం గౌరవ శాసనసభ్యులు శ్రీ గుమ్మనూరు జయరాం మరియు అనంతపురం జిల్లా అధ్యక్షులు మరియు ఆర్టీసీ జోనల్ చైర్మన్ పూల నాగరాజు లి కుటుంబ సమేతంగా కనకదుర్గమ్మ ను దర్శించుకుని ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం కి మరియు పూల నాగరాజు కి ఘనంగా సన్మానించి తీర్థ ప్రసాదాలు అందించడం జరిగింది...ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే తనయుడు యువనేత లిగుత్తి మరియు పామిడి ఇన్చార్జి గుమ్మనూరు ఈశ్వర్ లి తదితరులు పాల్గొన్నారు...

## పందుల బెడద తొలగించండి..!



**దువ్వూరు,ఆగస్టు05 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు గ్రామ పంచాయతీ లోని ఇందిరమ్మ కాలనీలో పందుల బెడద ఎక్కువ కావడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.పందులు చెత్త వద్ద, వీధుల్లో స్వైరవిహారం చేయడంతో పారిశుధ్యం అధ్వానంగా మారి దోమలు విజంభిస్తున్నాయి. అసలే వర్షాకాలం కావడంతో దోమల కారణంగా అంటురోగాలు సోకే అవకాశం ఉందని భయాందోళనలతో కాలం వెళ్లబుచ్చుతున్నారు. ఇప్పటికైనా పంచాయతీ అధికారులు స్పందించి పందుల బెడద నుంచి విముక్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## శ్రీశైలం జలాశయానికి కొనసాగుతున్న వరద



**నంద్యాల( శ్రీశైలం):ఆగస్టు=05** ప్రజాజ్యోతి శ్రీశైలం జలాశయానికి వరద కొనసాగుతోంది. జూరాల నుంచి శ్రీశైలానికి 2,45,183 క్యూసెక్కుల వరద వస్తోంది. శ్రీశైలం జలాశయం ప్రస్తుత నీటిమట్టం 863.90 అడుగులు ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటిమట్టం 885 అడుగులు కాగా, ప్రస్తుత నీటి నిల్వ 118.62 టీఎంసీలు నిల్వ ఉన్నాయి. శ్రీశైలం జలాశయం పూర్తిస్థాయి నీటి నిల్వ 215.80 టీఎంసీలు. ఎడమ గట్టు జల విద్యుత్ కేంద్రంలో విద్యుదుత్పత్తి ప్రారంభించారు. విద్యుదుత్పత్తి చేసి 4,267 క్యూసెక్కులు సాగర్‌కు విడుదల చేస్తున్నారు

## గిరిజన ప్రాంతాల్లో యువశక్తి ట్రస్ట్ ఆరోగ్య సేవలు

-గిరిజన ప్రజల్లో ఆరోగ్య అవగాహన
-శానిటేషన్ కార్యక్రమాలతో గ్రామాల్లో రోగాలకు చెక్



**సాలూరు, ప్రజా జ్యోతి న్యూస్** గిరిజన ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణే లక్ష్యంగా యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆరోగ్య,శానిటేషన్ కార్యక్రమాలు విశేష ఆదరణ పొందుతున్నాయి.వర్షాకాలంలో మలేరియా,డెంగ్యూ, వైరల్ జ్వరాలు,నీటి ద్వారా వ్యాపించే వ్యాధులు ప్రబలే అవకాశాలు ఎక్కువగా ఉండటంతో గిరిజన గ్రామాల్లో ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరంపై ట్రస్ట్ విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు చేపడుతోంది.ఈ నేపథ్యంలో సాలూరు మండలం కందులపదం పంచాయతీ పరిధిలోని భూతాడ కర్రివలస గ్రామంలో యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రత్యేక శానిటేషన్ ఆరోగ్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రామంలోని మురికి కాలువలు, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుధ్య చర్యలు చేపట్టడంతో పాటు,పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా అనేక అంటువ్యాధులను నివారించవచ్చని గ్రామస్తులకు వివరించారు.ఈ సందర్భంగా ట్రస్ట్ ప్రతినిధులు మాట్లాడుతూ,గిరిజన ప్రాంతాల్లో ఆరోగ్యంపై నిర్లక్ష్యం చేయకుండా ప్రతి కుటుంబం వ్యక్తిగత పరిశుభ్రత,స్వచ్ఛమైన తాగునీటి వినియోగం,చెత్తను సక్రమంగా నిర్వహించడం,దోమల నివారణ చర్యలు, జ్వర లక్షణాలు కనిపించిన వెంటనే వైద్యులను సంప్రదించడం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతోనే ఆరోగ్యవంతమైన గ్రామాలను నిర్మించవచ్చని వారు పేర్కొన్నారు.గ్రామస్తులు కూడా యువశక్తి చారిటబుల్ ట్రస్ట్ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ,ఇలాంటి సేవా కార్యక్రమాలు గిరిజన ప్రాంతాల్లో తరచూ నిర్వహించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్ట్ వర్క?

## రాయలసీమ హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్న వైసీపీ నాయకులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



**నంద్యాల:ఆగస్టు=05** ప్రజాజ్యోతి నంద్యాల నియోజకవర్గ గోస్పాడు మండలం జిల్లెల్ల గ్రామం వైసిపి నాయకులు రాజశేఖర్ రెడ్డి జనార్ధన్ రెడ్డికి కానాల దగ్గర యాక్సిడెంట్ అయినది వారిని నేడు మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి రాయలసీమ హాస్పిటల్ నందు పరామర్శించారు... వారు వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు

# ఐఎఫ్టియు నాయకుడి రాజేష్ మీద దాడి చేసిన రౌడీషీటర్లను వెంటనే అరెస్టు చేయాలి

: జిల్లా ప్రధాన కార్యదర్శి సురేష్



**ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** కూడేరు మండలం ముద్దలాపురం గ్రామపం చాయతీ లో లక్ష్మీదేవిమ్మ కాలనీలో ఐఎఫ్టియు మండల కార్యదర్శి రాజేష్ వారి భార్య వారి బంధువు భాస్కర్ వారి భార్య వీరి నలుగురు మీద దాడి చేసిన రాముడు, కటారి నాగరాజు, టోపీ నాగరాజు, కృష్ణ అనే వీరిని అరెస్ట్ చేయాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐఎఫ్టియు) అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సురేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడు తూ కూడేరు మండలం ముద్దలాపురం గ్రామపంచాయతీ లో లక్ష్మీదేవిమ్మ కాలనీలో ఐఎఫ్టియు మండ ల కార్యదర్శి రాజేష్ వారి భార్య వారి బంధువు భాస్కర్ వారి భార్య వీరి నలుగురుతో మాట్లాడాలని రాయుడు పిలిపించి కటారి నాగరాజు, టోపీ నాగరాజు, కృష్ణ రౌడీ షీటర్లతో దాడి చేయించి మాదిగ కులం పేరుతో పత్రికలో రాయని విధంగా బూతులు తిడుతూ, మమ్మల్ని మీరు ప్రశ్నిస్తారా మమ్మల్ని మీరు నిలదీస్తారా అని బండ బూతులు తిడుతూ దాడి చేయడం జరిగినది. వీరం దరూ అనంతపురం నగరా నికి చెందినవారు. ఈ దాడి ని భారత కార్మిక సంఘాల సమాఖ్య (ఐ ఎఫ్ టి యు) జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నదని, లక్ష్మీదేవి మ్మ కాలనీలో ఐఎఫ్టియు నాయకులు రాజేష్ వారి బంధువు భాస్కర్ కు ఒక్కొక్క ఇంటి స్థలం ఉన్నా యి. వాటిని రాయుడు స్వాధీనం చేసుకొని వేరే వారికి అమ్ముకోవాలని ప్రయత్నించడంతో దాన్ని అడ్డుకొని నిలదీస్తూ మాట్లాడడం జరిగినది. రాయుడుకు అనుకూలంగా రైతు కూలీ సంఘం నాయ కులు చాకలి నాగరాజు వీరు నారప్ప ఎర్రి స్వామి తదితరులు రావడంతో రాయుడు మరింత రెచ్చిపో యి దాడులకు తెగబడడం జరిగినది. కూడేరు మండ లంలో రాయుడు చేస్తున్న అవినీతి అక్రమాల మీద తీవ్ర వ్యతిరేకత రావడం జరుగుతున్నది. దీని అర్థం చేసుకోకుండా ఐఎఫ్టియు నాయకులు మీద అసూయ ద్వేషాన్ని పెంచుకొని ఐ ఎఫ్ టి యు నాయకుల మీదగా విష ప్రచారం చేయడం జరుగుతున్నది. ఇప్పటికైనా విష ప్రచారాన్ని మానుకొని రైతు కూలీ సంఘానికి ఎందుకు ప్రజలు దగ్గర కావడం లేదు, ఎందుకు దూరం అవుతున్నారనే విషయాల మీద చర్చించు కుని ముందుకు వెళితే బాగుంటుందని తెలియ జేస్తున్నాము, లేకపోతే రైతు కూలీ సంఘం తీవ్రంగా నష్టపోయే పరిస్థితి ఉన్నది. పోలీసులు వెంటనే ఐఎఫ్టి యు మండల కార్యదర్శి రాజేష్ మీద భాస్కర్ మీద కులం పేరుతో దూషిస్తూ బండ బూతులు తిడుతూ దాడి చేసిన రౌడీషీటర్లను వారిని ప్రోత్సహించిన రాయుడును మిగతా వారి మీద కేసులను నమోదు చేసి వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. లేని పక్షంలో ఐఎఫ్టియు ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను చేపడతా మని ప్రభుత్వానికి తెలియ జేస్తున్నాము. ఈ కార్యక్రమంలో ఐఎఫ్టియు అనంతపురం జిల్లా ప్రధాన కార్యదర్శి బి సురేష్ జిల్లా కమిటీ సభ్యులు దావీదు, అరుణోదయ సాంస్కృతిక వేదిక జిల్లా నాయకులు ముత్యాలు ఐ ఎఫ్ టి యు కమిటీ సభ్యులు నరసప్ప ఈశ్వరయ్య కదిరప్ప రామాంజి అనిల్ కార్తీక్ పార్థ తదితరులు పాల్గొనడం జరిగినది.

## జింకలపేట సిసి రోడ్డు జలమయం

### డ్రైనేజీ నీరు వర్షపు నీరు ఏకమై ప్రవహిస్తున్న వైనం



**నంద్యాల శిరివెళ్ల (బోయలకుంట్ల)** శిరివెళ్ల మండల పరిధిలోని బోయలకుంట్ల గ్రామంలో అధికారుల పర్యవేక్షణ పరిసరాల పరిశుభ్రత లోపించింది. డ్రైనేజీ నీరు వర్షపు నీరు నివాస ప్రాంతాలకు దూరంగా వెళ్లేలా తగిన చర్యలు తీసుకోవాల్సిన అధికారులు మొక్కుబడిగా నిధులు నిర్వహిస్తున్నారు. లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నప్పటికి ప్రజల మౌలిక వసతులు మాత్రం మెరుగు పడడం లేదన్న ఆరోపణలు శిరివెళ్ల మండలం బోయలకుంట్ల గ్రామంలోని పలు కాలనీ ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. చిన్నపాటి వర్షానికి జింకలపేట సిసి రోడ్డు జలమయం అయింది. ప్రజల రాకపోకలు మురికి నీటిలో కొనసాగించాల్సిన పరిస్థితి ఏర్పడింది. నీరు నిలిచి డ్రైనేజీ నీరు కలసి దోమల ఉధృతి చెంది అంటూ వ్యాధులు ప్రబలి చిన్నారులు వృద్ధులు ఆసుపత్రి పాలయ్యే ప్రమాదం పొంచి ఉన్నదని బోయలకుంట్ల గ్రామ ప్రజలు తెలియజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి డ్రైనేజీ నీరు ఊరు బయటికి వెళ్లే విధంగా తగిన చర్యలు తీసుకొని వర్షపు నీటిని రహదారులపై నిలవకుండా పరిసరాల పరిశుభ్రతకు అంటువ్యాధుల నిర్మూలనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని బోయలకుంట్ల గ్రామస్తులు తెలియజేశారు.

## ఏబీవీపీ చేపట్టిన కళాశాలల బంద్ విజయవంతం



గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): రాష్ట్రంలోని పెండింగ్లో ఉన్న ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ కళాశాలలో మౌలిక వసతులు మెరుగు పరచాలని ఏబీవీపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు బుధవారం గుంతకల్లు పట్టణంలో ఏబీవీపీ జిల్లా కన్వీనర్ శివరాజ్ ఆధ్వర్యంలో చేపట్టిన కళాశాలల బంద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రవేట్, కార్పొరేట్ కళాశాలను బంద్ చేయించి విజయవం తం చేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అనంతపురం జిల్లా కన్వీనర్ శివరాజ్ మాట్లాడుతూ రాష్ట్రంలోని పెండింగ్‌లో ఉన్న రూ.6,800 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయి లను వెంటనే విడుదల చేయాలని, ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మౌలిక వసతులను మెరుగుప రచాలి. ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని, కార్పొరేట్, ప్రైవేట్ విద్యా వ్యాపారాన్ని అరికట్టి, పేద విద్యార్థులకు నాణ్యమైన, ఉన్నతమైన విద్య అందుబాటులో ఉండాలి, జిల్లాకు ఒక ప్రభుత్వ ఇంజనీరింగ్ కాలేజీ ను ఏర్పాటు చేయాలని పలు డిమాండ్లను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నగర సహ కార్యదర్శి కళ్యాణ్ కుమార్, సాయి, ఉపాధ్యక్షులు రమేష్ కార్యకర్తలు, మహేష్, బాలు, ఇమ్రా, మస్తాన్, రాహుల్, మహేష్, విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

## కేఎన్ఆర్ రైస్ మిల్ లో క్షుద్ర పూజలు

భయాందోళనలో హమాలి వర్కర్ లు



**నంద్యాల (శిరివెళ్ల):ఆగస్టు=05ప్రజాజ్యోతి** శిరివెళ్ల కేంద్రము లోని రుద్రవరం రస్తా వైపు ఉన్నటువంటి కె ఎన్ ఆర్ రైస్ మిల్ లో గుర్తు తెలియని కొందరు దుండగులు క్షుద్ర పూజలకు పాల్పడుతున్నారు.రైస్ మిల్ ఎదురుగా రంగు రంగుల ముగ్గులు బొమ్మలు పసుపు కుంకుమ టెంకాయలు వేస్తుండగా రైస్ మిల్ లోపల మంత్రించిన నిమాకాయలు తాయెత్తులు వేస్తున్నట్లు రైస్ మిల్ మెయింటనేన్స్ ఓనర్ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్షుద్ర పూజల కారణంగా హమాలి వర్కర్ లు మిల్లులోనికి పనికి రావాలంటేనే వనికి పోతున్నారు భయాందోళనలతో మిల్లులోనికి రాలేకపోతున్నారని తద్వారా సకాలంలో రైతుల వరి ధాన్యం మిల్లింగ్ ఆడలేక ఆలస్యం అవుతున్నట్లు తెలిపారు.సంబంధిత అధికారులు స్పందించి మూఢ నమ్మకాల క్షుద్ర పూజలు నిర్వహించే వారిపై వారి వెనుక ఉన్న వారిపై ఉక్కు పాదం మోపాలని శిరివెళ్ల ప్రజలు తెలియజేశారు.

## నేడు ఆషాడమాసం బహుళ అష్టమి సందర్భంగా కాలభైరవస్వామికి ప్రతేక పూజలు



**నంద్యాల,చిన్న కందుకూరు:ఆగస్టు=05 ప్రజాజ్యోతి** ఆషాడ మాసం రేపు 6వ తేదీ గురువారం బహుళ అష్టమి సందర్భంగా చిన్న కందుకూరు గ్రామంలో వెలిసిన కాలభైరవ స్వామికి కాళికామాత అమ్మవారికి ఉదయం, భక్తుల చేత అభిషేకాలు, విశేష పూలలంకరణ, అమ్మవారికి, ఒడిబియ్యం, కుంకుమార్చన జరుగును వచ్చిన భక్తులందరికీ తీర్థప్రసాదాలు, మధ్యాహ్నం 12 గంటలకు మహా అన్నప్రసాద వితరణ జరుగును అందరికీ ఇదే మా యొక్క ఆహ్వానము శ్రీరామ దండు భజన సంఘం( పుల్లయ్య) వారిచే భజన జరుగును, చిన్న కందుకూరు గ్రామ ప్రజలు మరియు దేవాలయ కమిటీ వారు జైశ్రీరామ్

**రాజశేఖర్,ఇందిరమ్మ కాలనీ,దువ్వూరు.**



ఇందిరమ్మ కాలనిలోని ఇళ్ల చుట్టూ పందుల తిరుగుతూ రోగాల పాలు చేస్తున్నాయి. ఉదయం లేచింది మొదలు రాత్రి వరకు ఏ వీధిలో చూసినా పందులే. ఇళ్ల మధ్య ఉన్న మురికి నీటిలో,చెత్త చెదారంలో పొర్లుతూ అనారోగ్యాలకు ఆవాస కేంద్రంగా మారుస్తున్నాయి.

## నంద్యాల పట్టణం లో ప్రముఖుల కుటుంబాలను పరామర్శించిన... మాజీ ఎమ్మెల్యే శిల్పారవి రెడ్డి



**నంద్యాల:ఆగస్టు=05** ప్రజాజ్యోతి బుదవారం నంద్యాల పట్టణంలోని రామ్నాథ్ థియేటర్ అధినేత పుల్లారెడ్డి మరణించిన విషయాన్ని నంద్యాల మాజీ శాసనసభ్యులు శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి తెలుసుకొని వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు అలాగే నంద్యాల వైఎస్ఆర్సిపి డోన్ నియోజకవర్గ పరిశీలకుడు దేశం సుధాకర్ రెడ్డి సమీప బంధువు సివిరెడ్డి కుటుంబ సభ్యులను మరియు నంద్యాల వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు దాల్మిల్ అమీర్ తండ్రి గారిని కూడా ఆళ్లగడ్డకు వెళ్లి వారి నివాసంలో పరామర్శించడం జరిగింది ఇటువంటి సంఘటన జరగడం చాలా బాధా కరమని వారి కుటుంబ సభ్యులను ఓదార్చి ఆ దేవుడు మనోధైర్యాన్ని కల్పించాలని కోరారు...

# నాణ్యమైన విద్యకు చిరునామా గుంతకల్లు ఎస్కేపీ ప్రభుత్వ డిగ్రీ(ఎ),కళాశాల







**2026-27 ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానం.**

**గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి):** గత 58 సంవత్సరములుగా విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి విశేషంగా కృషి చేస్తున్న ఏకైక కళాశాల గుంతకల్లు ఎస్కేపి ప్రభుత్వ డిగ్రీ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో విద్యా సంవత్సరం 2026-27 కు కళాశాల అందిస్తున్న వివిధ కోర్సులలో చేరుటకు దరఖాస్తులు ప్రారంభమైన వని, ఈ నెల 5 వ తేదీ నుండి 11 వ తేదీ వరకు కళాశాలలో చేరుటకు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. ఏపీ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మార్గదర్శకాల ప్రకారం, కామన్ అడ్మిషన్ పోర్టల్ (సి ఎ పి)ద్వారా అడ్మిషన్లు నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా. ఎ. లక్ష్మయ్య ఒక ప్రకటనలు తెలియజే శారు. ప్రస్తుతం కళాశాలలో బీకాం ఆనర్స్ (జనరల్, కంప్యూటర్ అప్లికేషన్స్ మరియు బి ఎఫ్ ఎస్ ఐ), బీఎస్సీ ఆనర్స్ (బాటని, జువాలజీ, కెమిస్ట్రీ, ఫిజిక్స్, మ్యాథమెటిక్స్, కంప్యూటర్ సైన్స్), బి ఎ (ఎకనామిక్స్, హిస్టరీ,స్పెషల్ ఇంగ్లీష్, స్పెషల్ తెలుగు,) కోర్సులు అందుబాటులో ఉన్నాయి. కళాశాలలోని సౌకర్యాల విషయానికొస్తే, విశాలమైన తరగతి గదులు, అడ్వాన్స్ సాఫ్ట్వేర్ కలిగిన మూడు కంప్యూటర్ ల్యాబ్ లు, విభాగాల వారీగా డిజిటల్ క్లాసు రూములు, సౌకర్యవం తమైన సెమినార్ హాల్, ఆధునిక జిమ్, అతిపెద్ద గ్రంథాలయం, విశాలమైన క్రీడా మైదానం, స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ఉచిత మధ్యాహ్నం భోజన పథకం, పీఎం ఉషా పథకం కింద విద్యార్థినులకు ఉచిత జీవన నైపుణ్య సర్టిఫికెట్ కోర్సులు, అపార అనుభవం మరియు అర్హతలు కలిగిన అధ్యాపక బృందం, విద్యలో మంచి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ఎండోమెంట్ బహుమతులు, కళాశాల పూర్వ విద్యార్థి, చట్టనాదన్ సహకారంతో ప్రతి విద్యార్థికి ఉచితంగా నాలుగు నోటు పుస్తకాలు, విద్యార్థుల సమస్యను సత్వరమే పరిష్కరించగల అధ్యాప కేతర బృందం, కేంద్ర ప్రభుత్వ సహకారంతో రూ.10 కోట్ల తో కొత్తగా నిర్మించ బడిన 38 అధునాతన సౌకర్యాలు కలిగిన గదుల తో నూతన హాస్టల్ వసతి అందుబాటులో ఉన్నాయ ని, కళాశాలలో అడ్మిషన్ కాబోయే విద్యార్థులు వారి తల్లిదండ్రులతో పాటు కళాశాలకు విచ్చేసి, ఈ సౌకర్యాలు అన్ని పరిశీలించి, కళాశాలలో ఏర్పాటు చేసిన హెల్ప్ డెస్క్ ను సంప్రదించి, కళాశాలలో ప్రవేశం పొందాలని తెలియ జేశారు. మరిన్ని వివరాల కొరకు ఈ క్రింది ఫోన్ నెంబర్లను సంప్రదించండి 8247374027, 9493502711, 9949173673,

# ఎటపాక, కన్నాయిగూడెం రోడ్డు సమస్యపై 'జనవాణి'లో వినతి

**విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్‌కు సమస్య వివరించిన జనసేన నాయకులు**

**అధికారులతో ఫోన్‌లో మాట్లాడిన ఎమ్మెల్యే త్వరలోనే మరమ్మతు పనులు ప్రారంభిస్తామని హామీ**

**ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా రంపచోడవరం నియోజకవర్గ పరిధిలోని ఎటపాక, కన్నాయిగూడెం ప్రధాన రహదారి దుస్థితిపై ఎటపాక మండల జనసేన నాయకులు బుధవారం మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన 'జనవాణి' కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. సుమారు 7.8 కిలోమీటర్ల మేర అధ్వానంగా మారిన ఆర్ అండ్ బి రహదారి గుంతలమయంగా మారి, నిత్యం వందలాది మంది ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని వారు వివరించారు. వినతిపత్రాన్ని స్వీకరించిన విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్ వెంటనే స్పందించి, ఆర్ అండ్ బి శాఖ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్‌తో ఫోన్‌లో మాట్లాడారు. రహదారి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకుని, సమస్య తీవ్రతను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా అధికారులు స్పందిస్తూ, వీలైనంత త్వరలోనే రహదారి మరమ్మతు, పునరుద్ధరణ పనులను ప్రారంభించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే ఎటపాక మండలంలో నెలకొన్న ఇతర ప్రజా సమస్యలను కూడా జనసేన నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వాటిని కూడా ప్రాధాన్యత క్రమంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని భరోసా ఇచ్చారు. ప్రజల సమస్యల పై వెంటనే స్పందించి అధికారులతో మాట్లాడిన ఎమ్మెల్యే వంశీకృష్ణ యాదవ్‌తో పాటు పార్టీ నాయకత్వానికి ఎటపాక మండల జనసేన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎటపాక మండల జనసేన నాయకులు కొమ్ము వెంకటేష్, గోవింద్ వెంకట్, రాపోలు కుమారస్వామి, పద్దం శ్రీనుతో పాటు పలువురు జనసేన కార్యకర్తలు పాల్గొన్నారు.


జనవాణి కార్యక్రమంలో ఎటపాక- కన్నాయిగూడెం రహదారి దుస్థితిని విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వంశీకృష్ణకు వివరించిన ఎటపాక మండల జనసేన నాయకులు


ఎటపాక- కన్నాయిగూడెం రహదారి మరమ్మతు పనులు చేపట్టాలని కోరుతూ విశాఖ ఈస్ట్ ఎమ్మెల్యే వంశీకృష్ణకు వినతిపత్రం అందజేస్తున్న ఎటపాక మండల జనసేన నాయకులు

# రైతులు తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి







**--- ఎ ఓ ఆనంద్ లోక్ దళ్**

**వర్షాభావాన్ని తట్టుకునేందుకు 'పొలం పిలుస్తోంది'లో వ్యవసాయ అధికారుల సూచనలు**

**హోళగుంద, ఆగస్టు 5, ప్రజా జ్యోతి న్యూస్ –** వర్షాభావ పరిస్థితుల నుంచి పంటలను రక్షించుకోవడానికి మరియు భూసారాన్ని పెంపొందించుకోవడానికి అనుసరించాల్సిన ఆధునిక, నైసర్గిక సాగు పద్ధతులపై రైతులకు అవగాహన కల్పించేందుకు మార్లమడికి రైతు సేవా కేంద్రం పరిధిలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్ నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో రైతులకు పలు కీలకమైన సూచనలు అందించారు.

**ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ విధానంపై పలు సూచనలు**

ఎల్నినో ప్రభావంతో గత నెల రోజులుగా వర్షాలు లేకపోవడంతో ఖాళీ పొలాల్లో రైతులు ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ చేపట్టాలని ఏ ఓ సూచించారు. చిరుధాన్యాలు, పప్పుదినుసులు, నూనెగింజలతో కలిపి మొత్తం 36 రకాల గింజలను జీవామృతంతో విత్తన శుద్ధి చేసి, మట్టి మరియు బూడిదతో కలిపి పొలంలో చల్లుకోవాలనీ, ఈ మిశ్రమం వర్షం పడే వరకు పొలంలో సురక్షితంగా ఉండి, వర్షం రాగానే మొలకెత్తుతుంది. దీనివల్ల నేలలో తేమ శాతం పెరిగి, ప్రధాన పంటకు 15 రోజుల పాటు నీటి ఎద్దడి రాకుండా రక్షణ లభిస్తుందన్నారు.

**తప్పనిసరిగా ఈ క్రాప్ బుకింగ్**

ఖరీఫ్-2026 సీజన్‌లో పంటలు సాగు చేసిన రైతులు మరియు పంటల బీమా చెల్లించిన వారందరూ వెంటనే తమ సమీప రైతు సేవా కేంద్రం సిబ్బందిని సంప్రదించి, తప్పనిసరిగా ఈ క్రాప్ నమోదు చేయించుకోవాలని కోరారు.

**ఎండిపోతున్న పంటలకు తక్షణ రక్షణ (బెట్ట నివారణ):**

వర్షాభావంతో ఎండిపోతున్న పత్తి మరియు ఇతర పంటలను కాపాడుకోవడానికి లీటరు నీటికి 5 గ్రాముల పొటాషియం నైట్రేట్ లేదా 19-19-19 ఎరువు, లేదా 2 మి.లీ. నానో యూరియా కలిపి సాయంత్రం వేళల్లో పిచికారీ చేయాలని తెలిపారు. ఈ పిచికారీ వల్ల మొక్కలు మరో 10 రోజుల పాటు బెట్టను సమర్థవంతంగా తట్టుకోగలుగుతాయన్నారు.

**మిశ్రమ రక్షణ పంటల సాగుతో అదనపు ఆదాయం:**

వర్షాధార ప్రాంతాల్లో నష్టభయాన్ని తగ్గించుకోవడానికి అంతర/రక్షణ పంటల సాగు ఎంతో మేలని స్పష్టం చేశారు. దపత్తి పంటలో అదనపు ఆదాయం కోసం కందిని అంతర పంటగా, జొన్నను రక్షణ (బోర్డర్) పంటగా విత్తుకోవాలి. వేరుశనగలో: వేరుశనగతో పాటు కందిని వరుసల వారీగా విత్తుకోవడం శ్రేయస్కరమని సూచించారు. వర్షాభావం వల్ల ఒక పంట దెబ్బతిన్నా, మరొక పంట ద్వారా రైతులకు పెట్టుబడి తిరిగి రావడమే కాకుండా అదనపు ఆదాయం లభిస్తుంది. ఈ అవగాహన కార్యక్రమంలో వ్యవసాయ అధికారి ఆనంద్ లోకదళ్‌తో పాటు ఎ ఈ ఓ విరూపాక్షి, ఆర్ ఎస్ కె సిబ్బంది లక్ష్మణ మరియు గ్రామ రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేవీకే బనవాసిని సందర్శించిన తెలంగాణ రైతులు




**ఎమ్మిగనూరు, అగస్ట్ 05(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో ని బనవాసి లో తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల జిల్లా గట్టు మండలానికి చెందిన నేషనల్ అగ్రో ఫౌండేషన్ ఆధ్వర్యంలోని 50 మంది రైతులు కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే) బనవాసిని సందర్శించారు. ఈ సందర్భంగా కేవీకే కార్యక్రమ సమన్వయకర్త డా. కె. రాఘవేంద్ర చౌదరి, కేవీకే బనవాసి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం (ఆర్ఏఆర్ఎస్) నంద్యాల శాస్త్రవేత్తలు రైతులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. కేవీకే విధులు, రైతులకు అందిస్తున్న సేవలు, ప్రస్తుత ఎల్‌నినో పరిస్థితులు, వాటి ప్రభావంతో పంటలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. అలాగే మిరప, కంది, సజ్జ, ఆముదం పంటల్లో సమగ్ర యాజమాన్య పద్ధతులు, సాగు ఖర్చులు తగ్గించే సాంకేతికతలపై శిక్షణ ఇచ్చారు. ట్రైకోడెర్మా విరిడీ, సూడోమోనాస్, వర్మికంపోస్ట్, జీవ కీటకనాశినులు, జీవ శిలీంద్రనాశినులు, లింగాకర్షక ఉచ్చుల వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం రైతులు కేవీకేలోని ప్రదర్శన క్షేత్రాలు, విత్తనోత్పత్తి యూనిట్లు, ఇతర డెమో యూనిట్లను సందర్శించి ఆధునిక వ్యవసాయ సాంకేతికతలను ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ కార్యక్రమం లో కివీకే సిబ్బంది శాస్త్రవేత్తలు రైతులు పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల అభివృదే లక్ష్యం కేజీబీవీ చైర్మన్ భీమన్న

**పాఠశాలకు 30వేల రూపాయల స్టేషనరీ వితరణ**




**నందవరం, అగస్ట్ 05(ప్రజా జ్యోతి ):** కేజీబీవీ పాఠశాల అభివృద్ధి తన లక్ష్యమని కేజీబీవీ విద్యాకమిటీ చైర్మన్ సి.భీమన్న తెలిపారు. ఆయన బుధవారం పాఠశాలకు 30 వేల రూపాయల స్టేషనరీని ప్రిన్సిపల్ శైలజకు అందించారు. 30 వేల రూపాయల విలువ గల బీరువా,ర్యాక్,20 కుర్చీలను ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ భీమన్నమాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు. ఉపాధ్యాయులు కూర్చోవడానికి,సమావేశాలు జరిగినప్పుడు అతిథులకు కూర్చోవడానికి కుర్చీలు తక్కువ ఉండడం ఇబ్బంది కలిగించిందని తెలిపారు. పాఠశాలకు అవసరమైన 20 కూర్చిలను ఇవ్వడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా పాఠశాల రికార్డులను భద్రపరచడానికి బీరువ,రాకు ను ఇచ్చామన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ .పాఠశాల అభివృద్ధికి చైర్మన్ కృషి చేయడం ఆనందంగా ఉందనిఅన్నారు. అనంతరం చైర్మన్ ను అభినందించారు.

## ఆర్ ఆర్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**.150 మందికి ఉచిత పరీక్షలు, మందుల పంపిణీ**



**తాళ్లపూడి, ఆగస్టు 5, ప్రజాజ్యోతి న్యూస్** గ్రామీణ మెట్ట ప్రాంత ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించే లక్ష్యంతో ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నామని ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ డాక్టర్ ఆర్. రవికుమార్ రెడ్డి తెలిపారు. మంగళవారం గోపాలపురం మండలం గోపవరం గ్రామంలో ఆర్.ఆర్. మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 150 మందికి పైగా రోగులకు ఉచితంగా రక్త పరీక్షలు, ఈసీజీ పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్. రవికుమార్ రెడ్డి మాట్లాడుతూ పట్టణాలకు వెళ్లలేని గ్రామీణ ప్రజలకు వారి వద్దకే వెళ్లి వైద్యం అందించడమే మా ఉద్దేశ్యం అని ముఖ్యంగా బీపీ, షుగర్, గుండె సంబంధిత వ్యాధులను ముందుగానే గుర్తించి తగిన సూచనలు ఇస్తున్నాము" అని అన్నారు. ఈ కార్యక్రమంలో మేణ్ణి సుధాకర్, యండపల్లి శేఖర్, మేణ్ణి వెంకట రత్నం, యండపల్లి హరికృష్ణ, మేనేజర్ చింటూ, మాజీ ఎంపీటీసీ ఆర్ఎంపీ వెంకటేశ్వరరావు, మణికంఠ, పి.ఆర్.ఓలు సాగర్, వెంకట్ ,హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## టీవీఎస్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బీవీ




**ఎమ్మిగనూరు, ఆగస్టు 05 (ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు పట్టణంలోని శివ సర్కిల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్ఎల్ఎన్ టీవీఎస్ షోరూమ్‌ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా షోరూమ్ అధినేత బి. శివకృష్ణ రెడ్డి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డికి శాలువా కప్పి ఘనంగా సత్కరించి స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే రిబ్బన్ కట్ చేసి షోరూమ్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీవీ మాట్లాడుతూ ఎమ్మిగనూరు పట్టణంలో టీవీఎస్ షోరూమ్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని, భవిష్యత్‌లో మరిన్ని షోరూమ్‌లను ఏర్పాటు చేసి వ్యాపారాన్ని విస్తరించాలని షోరూమ్ అధినేత శివకృష్ణ రెడ్డికి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ డానియేలు రాజు, జనరల్ మేనేజర్ దామోదర్ రాజు, టీవీఎస్ షోరూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ ఎమ్మార్పీఎస్ ఈనెల 12 న విజయవాడలో చేపట్టనున్న ధర్మ పోరాట దీక్షకు భారీ ఎత్తున తరలిరండి

**ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు డాబా రమేష్..**





**కంబదూరు ఆగస్టు: 5(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** ఆగష్టు 12 న విజయవాడ నడిబొడ్డున ఉన్న ధర్నా చౌక్ లో ఏపీ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు దాసరి సువర్ణ రాజు సారధ్యం లో చేపట్టనున్న ధర్మ పోరాట దీక్షకు భారీ ఎత్తున తరలి రావాలంటూ కళ్యాణదుర్గం నియోజక వర్గ ఏపీ ఎమ్మార్పీఎస్ తాలూకా అధ్యక్షుడు ములకనూరు డాబా రమేష్ పిలుపు నిచ్చారు..బుధవారం ఆయన ఈ మేరకు కంబదూరు మండలకేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద మండలాధ్యక్షుడు కిరణ్ తో కలసి కరపత్రాలను విడుదల చేశారు.అనంతరం ఆయన మాట్లాడుతూ దళిత హత్య కేసుల విచారణ కోసం ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేయాలని,దళిత హంతకులకు కఠినంగా శిక్షించాలని పెండింగ్ లో భూసమస్యలు పరిష్కరించాలని, ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ చట్టాన్ని పటిష్టంగా అమలు పరచాలని, అగ్రవర్ణ కులాల చేతిలో అన్ని విధాలుగా నష్టపోయిన బాధిత దళిత కుటుంబ సభ్యులకు విద్య,ఉపాధి,సంక్షేమ ఫలాలు వర్తింప చేయాలన్న తదితర డిమాండ్ల సాధన కోసం ధర్మంగా, న్యాయంగా,శాంతియుతంగా చేపట్టబోతున్న దీక్షకు విరివిగా తరలి వచ్చి జయప్రదం చేయాలని ఆయన దళిత కుటుంబ సభ్యులను ,అనుబంధ సంఘాల నాయకులను కోరారు.

# నకిలీ స్టాంపుల విక్రయదారులపై చర్యలు తీసుకోవాలి

**సిపిఐ ఎంఎల్ లిబరేషన్ డిమాండ్**




**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** ఇతర ప్రాంతాల నుండి నకిలీ స్టాంపులు దిగుమతి చేసుకుంటున్న వారిపై నిఘా పెట్టి క్రిమినల్ కేసులు నమోదు చేయాలని సిపిఐ ఎంఎల్ లిబరేషన్ పార్టీ జిల్లా స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్.చంద్రశేఖర్ డిమాండ్ చేశారు. బుధవారం భగత్ సింగ్ నగర్‌లోని పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ కార్యదర్శి చంద్రమోహన్ రాజు అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.బద్వేలు, గోపవరం, పోరుమామిళ్ల, బి.మఠం మండలాల్లో ఇటీవల నకిలీ స్టాంపుల వ్యవహారం బయటకు వచ్చిందని, తెలిసి కూడా అధికారులు పట్టించుకోకపోవడం బాధాకరమని అన్నారు. బద్వేల్‌లో సబ్ రిజిస్టర్ కార్యాలయం ఉండగా కడప, మైదుకూరు, వింజమూరు వంటి ప్రాంతాల నుండి స్టాంపులు ఎందుకు తెప్పిస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. సిద్దవటం రోడ్డులోని చెన్నంపల్లి సర్వే నెం. 1768, 1772, 1769, 1770, 1771, 1783/3 లేఔట్లలో 600 పైగా పట్టాల్లో నకిలీ డాక్యుమెంట్లు రాజ్యమేలుతున్నాయని ఆరోపించారు. కొందరు మహిళలు రాజకీయ పలుకుబడితో వ్యవస్థలను మేనేజ్ చేస్తూ, తప్పుడు అగ్రిమెంట్లు సృష్టించి కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శించారు. 2010లో చెన్నంపల్లి గ్రామంలో ఇచ్చిన పట్టాల రికార్డులు మాయం చేసి, నకిలీ డాక్యుమెంట్లతో అసలైన లబ్ధిదారులను బెదిరించి, దాడులకు పాల్పడుతూ డబ్బులు డిమాండ్ చేస్తున్నారని తెలిపారు. దీంతో సామాన్యులు రోడ్డున పడే పరిస్థితి వస్తోందన్నారు. రిజిస్టార్ కార్యాలయానికి వచ్చే ప్రతి స్టాంపును పూర్తి వెరిఫికేషన్ తర్వాతే రిజిస్ట్రేషన్‌కు అనుమతించాలని, నకిలీ డాక్యుమెంట్లు ఇచ్చిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ వ్యవస్థలు ఐక్యంగా పేదలకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కే.జకరయ్య, నియోజకవర్గ కమిటీ సభ్యులు రామరాజు, విజయరావు, జయరామరాజు, మహబూబ్ బాషా, చంద్రపాల్, జైపాల్, కే.బాబు తదితరులు పాల్గొన్నారు.

# తల్లిపాలే బిడ్డకు తొలి టీకా అంగన్వాడీ సూపర్ వైజర్ రాధ






**తొలి ఆరు నెలలు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని సూచన**

**గుండాల కాలనీలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహణ**

**ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం గుండాల గ్రామపంచాయతీ పరిధిలోని గుండాల కాలనీలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలు నిర్వహించారు. ఎటపాక సీడీపీవో అరుణ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ రాధ ముఖ్య అతిథిగా పాల్గొని తల్లిపాల ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, తల్లిపాలే బిడ్డకు తొలి టీకా అని, పుట్టిన నాటి నుంచి తొలి ఆరు నెలల వరకు శిశువుకు పూర్తిగా తల్లిపాలే ఇవ్వాలని సూచించారు. తల్లిపాలు శిశువులో రోగనిరోధక శక్తిని పెంపొందించడమే కాకుండా, ఆస్తమా, అలెర్జీలు, రోగనిరోధక శక్తి లోపం, మధుమేహం, రక్తపోటు, రక్త క్యాన్సర్, ఎదుగుదల లోపం వంటి అనేక వ్యాధుల నుంచి రక్షణ కల్పిస్తాయని తెలిపారు. నవజాత శిశువులకు తల్లిపాలకు బదులుగా ఇతర పాలను ఇవ్వడం వల్ల శ్వాసకోశ సంబంధిత సమస్యలు, ఎదుగుదల లోపం, ఆస్తమా వంటి అనారోగ్య సమస్యలు వచ్చే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. తల్లిపాలు బిడ్డ ఆరోగ్యానికి మాత్రమే కాకుండా బాలింత ఆరోగ్యానికి కూడా ఎంతో మేలు చేస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ తోట శశికుమార్, హెల్త్ ఎంఎల్‌హెచ్‌పీ లక్ష్మి, అంగన్వాడీ టీచర్లు జి. పుష్పవతి, టి. సుభద్ర, ఎన్. సరోజిని, కె. శ్రావణి, అంగన్వాడీ సహాయకురాళ్లు ఎస్. మంజుల, జి. మహేశ్వరి, ఆరోగ్యశాఖ ఏఎన్ఎంలు ఆదిలక్ష్మి, జయ, ఆశా వర్కర్ కె. కమల, గర్భిణీలు, బాలింతలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# 23వ వార్డులో "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" కార్యక్రమం

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి**



**బద్వేలు స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** రాష్ట్ర కూటమి ప్రభుత్వం రెండేళ్ల పరిపాలనలో అమలు చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించేందుకు బుధవారం బద్వేలు పట్టణం 23వ వార్డులో "ఇంటింటికి కూటమి ప్రభుత్వం" ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బద్వేలు నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి మంచూరు సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఆయన ప్రతి ఇంటికి వెళ్లి ప్రభుత్వ పథకాలపై కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన వారికి రూ.4,000 నుండి రూ.15,000 వరకు పెన్షన్లు అందిస్తున్నామని, ప్రతి నెల 1వ తేదీనే లబ్ధిదారుల ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. 'తల్లికి వందనం' పథకం ద్వారా ప్రతి విద్యార్థికి ఆర్థిక సహాయం, చేనేత కార్మికులకు విద్యుత్ రాయితీలు, ఉచిత ఇసుక విధానాన్ని అమలు చేస్తున్నామని వివరించారు. అమరావతిలో పరిశ్రమలు తీసుకువచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేజీబీవీ పాఠశాల అభివృద్దే లక్ష్యం

**కేజీబీవీ చైర్మన్ భీమన్న**

**పాఠశాలకు 30వేల రూపాయల స్టేషనరీ వితరణ**



**నందవరం, అగస్ట్ 05(ప్రజా జ్యోతి ):** కేజీబీవీ పాఠశాల అభివృద్ధి తన లక్ష్యమని కేజీబీవీ విద్యాకమిటీ చైర్మన్ సి.భీమన్న తెలిపారు.ఆయన బుధవారం పాఠశాలకు 30 వేల రూపాయల స్టేషనరీని ప్రిన్సిపల్ శైలజకు అందించారు.30 వేల రూపాయల విలువ గల బీరువా,ర్యాక్,20 కుర్చీలను ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా విద్యా కమిటీ చైర్మన్ భీమన్నమాట్లాడారు. పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి కృషి చేయడం జరిగిందని తెలిపారు.ఉపాధ్యాయులు కూర్చోవడానికి,సమావేశాలు జరిగినప్పుడు అతిధులకు కూర్చోవడానికి కుర్చీలు తక్కువ ఉండడం ఇబ్బంది కలిగించిందని తెలిపారు. పాఠశాలకు అవసరమైన 20 కూర్చిలను ఇవ్వడం జరిగిందని తెలిపారు.అదేవిధంగా పాఠశాల రికార్డులను భద్రపరచడానికి బీరువ,రాకు ను ఇచ్చామన్నారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ శైలజ మాట్లాడుతూ.పాఠశాల అభివృద్ధికి చైర్మన్ కృషి చేయడం ఆనందంగా ఉందనిఅన్నారు. అనంతరం చైర్మన్ ను అభినందించారు.

## శంఖవరం మార్కెట్ షాపుల్లో రూ.21 లక్షల కుంభకోణం

**ఆర్.టి.ఐ కార్యకర్త మేకల కృష్ణ ఆరోపణ**



**శంఖవరం: జూలై 5, (ప్రజా జ్యోతి న్యూస్)** మండల కేంద్రమైన శంఖవరం గ్రామ పంచాయతీ సంత మార్కెట్ లో నిర్మించిన షాపుల డిపాజిట్ల వ్యవహారంలో దాదాపు రూ.21 లక్షల అక్రమం జరిగిందని సామాజిక సేవా కార్యకర్త, ఆర్.టి.ఐ ప్రచార కార్యకర్త మేకల కృష్ణ ఆరోపించారు. ఆయన మంగళవారం తన స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో మొత్తం 22 షాపులు నిర్మించి, వాటిని 01.07.2024 నుండి 30.06.2027 వరకు మూడు సంవత్సరాల పాటు లీజుకు ఇచ్చారని తెలిపారు. 7 షాపులకు నెలకు రూ.1600, 15 షాపులకు నెలకు రూ.1100 చొప్పున అద్దె నిర్ణయించినట్లు చెప్పారు. అద్దెతో పాటు షాపుదారుల నుండి రూ.50,000 నుండి రూ.1,50,000 వరకు డిపాజిట్లు వసూలు చేశారని, మొత్తం కలిపితే సుమారు రూ.21,00,000 వసూలు చేసినట్లు ఆర్.టి.ఐ సమాచారంలో తేలిందన్నారు. వసూలు చేసిన డిపాజిట్ మొత్తాన్ని వెంటనే పంచాయతీ ఖాతాలో జమ చేయకుండా మూడేళ్ల తర్వాత జమ చేసినట్లు పేర్కొన్నారు. 22 షాపుల్లో 19 షాపులకు మాత్రమే డిపాజిట్ చెల్లించిన రికార్డులు ఉన్నాయని, 15, 16, 20 నెంబర్ షాపులు డిపాజిట్ కట్టకుండానే అద్దెకు ఇచ్చారని, దీని వల్ల ప్రభుత్వానికి రూ.2,25,000 నష్టం కలిగే ప్రమాదం ఉందన్నారు. డిపాజిట్ చెల్లించిన వారికి ఎలాంటి రసీదులు ఇవ్వలేదని ఆరోపించారు. ఈ అవినీతిపై శంఖవరం ఎం.పి.డి.ఓ, ఎం.పి.ఓ మరియు డి.ఐ.ఓ అండ్ ఏ.ఓ లకు ఇప్పటికే ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, ఈ కార్యక్రమంలో పంచాయతీ మాజీ సర్పంచ్ పగడాల మోహన్ సన్యాసిరావు (బాబ్జి), పర్వత రామకృష్ణ రేలంగి సత్యనారాయణ, బొమ్మిడి చిట్టిబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు,

## చలో ఢిల్లీ విజయవంతానికి సీపీఐ కార్యాచరణ

**ఆగస్టు 6 నుంచి 16 వరకు నిరసన కార్యక్రమాలు**

**సెప్టెంబర్ 1న ఢిల్లీలో భారీ ర్యాలీకి పిలుపు**



ఛలో డీల్లీ ర్యాలీని విజయవంతం చేయాలని పిలుపునిస్తున్న సీపీఐ చింతూరు డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము

**ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న న్యూఢిల్లీలో భారీ "చలో ఢిల్లీ" ర్యాలీ నిర్వహించనున్నట్లు సీపీఐ చింతూరు డివిజన్ సహాయ కార్యదర్శి వాసం రాము బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. అదే రోజు ఉదయం 11 గంటలకు రామ్‌లీలా మైదానం నుంచి పార్లమెంట్ వైపు భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ ర్యాలీలో నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలను అదుపు చేయడం, ప్రతి యువకుడికి ఉద్యోగావకాశాలు కల్పించడం, ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించడం, రైతులకు చట్టబద్ధమైన కనీస మద్దతు ధర (ఎంఎస్‌పీ)కు హామీ ఇవ్వడం, కార్మికులు--ఉద్యోగుల హక్కులను రక్షించడం, సామాజిక న్యాయాన్ని అమలు చేయడం, ఆరోగ్యం, విద్య రంగాలకు అధిక నిధులు కేటాయించడం వంటి ప్రధాన డిమాండ్లను కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు. ర్యాలీ విజయవంతం కోసం ఆగస్టు 6 నుంచి 16 వరకు రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్రలు, నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అనంతరం ఆగస్టు 17 నుంచి 28 వరకు ప్రజా సమావేశాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరిచి, ఢిల్లీ ర్యాలీకి పెద్దఎత్తున సమీకరించే కార్యక్రమాలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. దేశవ్యాప్తంగా రైతులు, కార్మికులు, యువత, విద్యార్థులు, ప్రజాస్వామ్యవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని సెప్టెంబర్ 1న జరిగే "చలో ఢిల్లీ" ర్యాలీని విజయవంతం చేయాలని సీపీఐ నాయకులు పిలుపునిచ్చారు.

## ఇంచార్జి అధికారితో ఇక్కట్లు, ప్రజలు పాట్లు




**దువ్వూరు,ఆగస్టు05 ( ప్రజా జ్యోతి )** మండలంలోని కీలక శాఖ అయిన మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఇంచార్జి అధికారితో కొనసాగుతోంది. దీంతో మండల ప్రజలకు ఇక్కట్లు తప్పడం లేదు.రెగ్యులర్ మండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ (ఆర్ఐ) లేక ప్రజలు,రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.గత నెల జులై 5 న ఆర్ఐ గా ఉన్న జాన్సన్ పదోన్నతి పై చక్రాయపేట రి సర్వే డిటిగా వెళ్లారు. ఆ తరువాత దువ్వూరు రి సర్వే డిటిగా ఆదిలక్ష్మి వచ్చారు.దీంతో రెగ్యులర్ ఆర్ఐగా నియమించక పోవడం వలన రి సర్వే డిటిగా ఉన్న ఇంచార్జి ఆర్ఐ గా బాధ్యతలు ఇచ్చారు.భూ రిసర్వే సమస్య పనులపై రి సర్వే డిటి సమయానికి ఉండక పోవడం, తహసీల్దార్ కార్యాలయానికి వచ్చే ప్రజలు ఆర్ఐ అందుబాటులో లేకపోవడంతో ప్రజలు నిరుత్సహంతో వెళ్లిపోతున్నారు.ఇదిలా ఉంటే దాదాపు గత ఐదు ఏళ్ల నుంచి తహసీల్దార్ కార్యాలయానికి అటెండర్,వాచ్ మెన్ లేకపోవడం గమనార్హం.ఇప్పటికైనా ఉన్నత అధికారులు స్పందించి తక్షణమే రెగ్యులర్ ఆర్ఐ ని నియమించాలని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## పోరుమామిళ్ల చెరువును త్వరగా బ్రాహ్మ సాగర్ నీటితో నింపండి

**మాజీ ఎమ్మెల్యే విజయమ్మ**



**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ ఆగస్టు 5 (ప్రజా జ్యోతి)** బద్వేల్ నియోజకవర్గం లోని పోరుమామిళ్ల చెరువును అత్యవసరంగా పూర్తిస్థాయిలో నీటి ని నింపి రైతులకు సాగునీరు అందించాలని బద్వేల్ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ ఇరిగేషన్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా పలువురు రైతులు విజయమ్మ గారిని కలిసి తమ ఆవేదనను వ్యక్తం చేశారు. గత ఏడాదులలో రైతుల అవసరాలను గుర్తించి ప్రతి ఏడాది సకాలంలో చెరువును నీటితో నింపే వారు ఇప్పుడు నీటిని వదిలిన తక్కువ నీరు వదలడం వలన చెరువు నిండే పరిస్థితి కనిపించడం లేదు. నాట్లు వేసే ఈ సమయంలో నీరు అందకపోతే మా పంటలు ప్రశ్నార్థకంగా మారుతుందంటూ రైతులు తెలిపారు.విజయమ్మ గారు మాట్లాడుతూ... ప్రస్తుతం రైతులు నాట్లు వేసుకునే అత్యంత కీలక సమయంలో ఉన్నారని చెరువుకు వీలైనంత త్వరగా నీటిని నింపి రైతులకు సాగునీటి సౌకర్యం కల్పించాలని, వారి కష్టాలను అర్థం చేసుకుని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సాగునీరు రైతుకు హక్కు అని, అధికారులు ఇకపై ఆలస్యం చేయకుండా పోరుమామిళ్ల చెరువును పూర్తిస్థాయిలో నీటితో నింపి ప్రతి రైతు పొలానికి నీరు చేరేలా తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు.

## గుంటూరు తిరుపతి రైలును కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు ఆపండి



**కోవెలకుంట్ల:ఆగస్టు=05 ప్రజాజ్యోతి** గుంటూరు తిరుపతి గుంటూరు రైలు ప్రారంభం నాటి నుండి కోవెలకుంట్ల రైల్వే స్టేషన్ నందు తాత్కాలిక నిలుపుదల ప్రతిపాదనతో నడపబడుతు ఉన్నది మరియు ఈ ప్రతిపాదన ఆగస్టు నెలలో ముగియనుండటం తో రైలు నిలుపుదలను కోవెలకుంట రైల్వే స్టేషన్ నందు కొనసాగించాలని అలానే శాశ్వతణులకు గల ప్రతి పాదనలను ఉన్నత అధికారులకు పంపించేలా చర్యలు చేపట్టాలని కోవెలకుంట్ల బిజెపి నాయకుల ఆధ్వర్యంలో రైల్వే స్టేషన్ మేనేజర్ గారికి వినతిపత్రం అందించడం జరిగింది ఈ కార్యక్రమం నందు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజీ గల లింగన్న, బిజెపి జిల్లా మైనార్టీ మోర్చా అధ్యక్షులు బీసీ బాబు, బిజెపి రాష్ట్ర నాయకులు ఎం.సీతారామయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వెంకటసుబ్బయ్య,మండల ఉపాధ్యక్షులు భగీర రెడ్డి, మండల నాయకులు పవన్ కుమార్ డి.ఎస్ భాష పాల్గొన్నారు

## తెర వెనుక అర్జీలు పెట్టిస్తున్న ఓ విఆర్ఓ తెర ముందు బిల్డప్ నటనలు




**నంద్యాల (శిరివెళ్ల):ఆగస్టు=05 ప్రజాజ్యోతి శిరివెళ్ల :** మండల పరిధిలోని పలు గ్రామాలకు ఇన్చార్జిగా విధులు నిర్వహిస్తున్న ఓ విఆర్ఓ తెర వెనుక పలు సమస్యలపై స్వయంగా అర్జీలు రాస్తూ పీజీఆర్ఎస్ లో కంప్లైంట్లు ఇప్పిస్తూ తెలుగుదేశం పార్టీ అనుకూల వర్గ నాయకులకు కార్యకర్తలకు రైతులకు పరోక్షంగా దెబ్బ కొడుతున్న సంఘటన శిరివెళ్ల మండలంలో చర్చనీయాంశంగా మారింది. గతంలో ఇతర మండలంలో చేసిన ఆ వీఆర్వో అవినీతి తారాస్థాయికి చేరుకోగా శిరివెళ్ల మండలానికి వచ్చి ఏమాత్రం తన బుద్ధిని మార్చుకోకపోగా కొత్తగా పలు సమస్యలు తీర్చాలంటూ ప్రభుత్వ కార్యాలయానికి వస్తున్న అర్జీదారులకు స్వయంగా పి జి ఆర్ ఎస్ లో అర్జీలు ఇవ్వాలని మరికొంత పూసుకుంటూ తానే స్వయంగా అర్జీలు రాసిన సంఘటన వెలుగులోకి వచ్చిందని పలువురు రైతులు చర్చించుకుంటున్నారు. ఇటీవల ఓ సమస్యను పత్రికలలో పబ్లిష్ కాగా అర్జీదారునితో పత్రికల్లో వస్తే ఏమయింది అంటూ వెకిలి నవ్వులు నవ్వుతూ ఎగతాళి చేసినట్లుగా విశ్వసనీయ సమాచారం. త్వరలో ఈ వీఆర్వో గారి ఒక్కొక్క చిట్టా విప్పుతూ అధికారులకు బహిర్గతం చేసే సందర్భం ఎంతో దూరంలో లేదని వీఆర్వో వల్ల విసిగి వేసారిన ప్రజలు తెలియజేస్తున్నారు.

# మదర్ ఫీడింగ్ రూమ్, ప్రారంభోత్సవంచేసిన కోట్ల




**డోన్( ప్రజా జ్యోతి) ఆగస్ట్ 5** డోన్ పట్టణంలోని కొత్త ఆర్టీసీ బస్టాండ్లో జనసేన కార్యకర్త మైకేల్ ఆధ్వర్యంలోఏర్పాటు చేసిన మదర్ ఫీడింగ్ రూమ్ డోన్ శాసనసభ్యులు,కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి,జనసేన పార్టీ ఇన్చార్జి ఆలా మోహన్ రెడ్డి,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు, బుధవారం ఉదయం ఫీడింగ్ రూమ్ ప్రారంభోత్సవం కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చేతులు మీదుగా జరిగినది తర్వాత ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఆర్టీసీ బస్టాండ్,లోతల్లులు తమ చిన్నారులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణంలో పాలిచ్చేందుకు ఇలాంటి ప్రత్యేక గదుల ఏర్పాటు ఎంతో అవసరమని పేర్కొన్నారుమహిళలు, శిశువుల సంక్షేమానికి దోహదపడే ప్రతి మంచి కార్యక్రమానికి ఎవరు ముందుకు వచ్చిన తమ పూర్తి సహకారం ఉంటుందని పేర్కొన్నారు. జనసేన పార్టీ కార్యకర్త మైకేల్ పాలుతాగే చిన్న పిల్ల తలలకు మహిళలకు ఉపయోగపడే కార్యక్రమం చేసినందుకు అతనిని అభినందిస్తున్నాను అని తెలిపారు,ఆలా మోహన్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా అవసరాలను దృష్టిలో ఉంచుకొని మహిళలుతమ పిల్లలకు పాలు ఇవ్వడానికి ఇబ్బందిలేకుండా డోన్ ఆర్టీసీకొత్త బస్టాండ్లో మదర్ ఫీడింగ్ రూమ్ జనసేన కార్యకర్త మైఖేల్ ఏర్పాటు చేయడం మాకు సంతోషమనిదీనివల్ల ప్రయాణికులైన తల్లులకు ఎంతో సౌకర్యం కలుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జనసేన నాయకులు, కూటమి నాయకులు పాల్గొన్నారు,

# అనారోగ్యంతో అమృతరావు మృతి

### నివాళులర్పించిన టీడీపీ నాయకులు..!!




**జి.కొండూరు :(ఆగష్టు 05,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):**జి.కొండూరు గ్రామానికి చెందిన మొగదాటి అమృతరావు (55) బుధవారం అనారోగ్యంతో కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఆయన చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. ఆయన మృతి గ్రామంలో విషాద ఛాయలు అలుముకునేలా చేసింది. మొగదాటి అమృతరావు భౌతికకాయాన్ని టీడీపీ సీనియర్ నాయకులు అంకెమ్ సురేష్, జి.కొండూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు పజ్జూరు విజయ్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు బడుగు రమేష్ (బుజ్జిబాబు), పజ్జూరు వెంకటేశ్వరరావు (బుల్లి), బెజవాడ గణపతి, బేతపూడి చిననరసయ్యతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు వేర్వేరుగా సందర్శించి పుష్పగుచ్ఛాలు ఉంచి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా నాయకులు అమృతరావు కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని మనోధైర్యం నూరిపోశారు. మొగదాటి అమృతరావు పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ తీరని లోటును భరించే శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని మొగదాటి అమృతరావుకు తమ తుది నివాళులు అర్పించారు.

# దుర్గాడ మిర్చికి అంతర్జాతీయ గుర్తింపు




**జీఐ ట్యాగ్ కోసం ఐసీఏఆర్, పాడా ఉమ్మడి కసరత్తు**

**కాకినాడ జిల్లా పిఠాపురం నియోజవర్గం (ప్రజా జ్యోతి)** తూర్పుగోదావరి జిల్లాకు ప్రత్యేక గుర్తింపుగా నిలిచిన దుర్గాడ పొట్టి మిర్చికి భౌగోళిక గుర్తింపు (జీఐ) ట్యాగ్ సాధించేందుకు ఐసీఏఆర్--నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ రీసెర్చ్ ఆన్ కమర్షియల్ అగ్రికల్చర్ , పిఠాపురం ఏరియా డెవలప్మెంట్ అథారిటీ సంయుక్తంగా కార్యాచరణ ప్రారంభించారు. దుర్గాడ, గొల్లప్రోలు, చెందుర్తి, కత్తిపూడి ప్రాంతాల్లో సంప్రదాయంగా సాగు చేస్తున్న ఈ పొట్టి మిర్చి అధిక రంగు, మధ్యస్థ కారం కలిగి ఉండటంతో ఒలియోరెసిన్, సహజ రంగు తయారీ పరిశ్రమలకు అనుకూలంగా ఉండి మార్కెట్లో ప్రత్యేక డిమాండ్ను సంపాదించుకుంది. అయితే నల్ల త్రిప్స్ పురుగు ఉద్ధృతి కారణంగా ఇటీవలి కాలంలో సాగు విస్తీర్ణం గణనీయంగా తగ్గింది.ఐసీఏఆర్--నిర్కా శాస్త్రవేత్తల పరిశోధనల్లో దుర్గాడ పొట్టి మిర్చి ఈ ప్రాంత వాతావరణంలోనే అత్యుత్తమ నాణ్యతతో పండుతుందని నిర్ధారణ కావడంతో జీఐ ట్యాగ్ సాధనకు బలమైన ఆధారాలు లభించాయి. రైతులకు నాణ్యమైన నాట్లు, మొక్కల సంరక్షణ సామగ్రి అందించడంతో పాటు సమగ్ర పురుగు నివారణ పై సాంకేతిక మార్గదర్శకత్వం అందించనున్నట్లు అధికారులు తెలిపారు.పాడా ప్రాజెక్టు డైరెక్టర్ డా. ఎన్.వి. శివరాం ప్రసాద్ మాట్లాడుతూ జీఐ గుర్తింపు లభిస్తే దుర్గాడ పొట్టి మిర్చికి జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు రైతులకు అధిక ధరలు, మెరుగైన ఆదాయం లభిస్తుందని పేర్కొన్నారు. ఐసీఏఆర్--నిర్కా డైరెక్టర్ డా. ఎం. శేషు మాధవ్ రైతులకు అవసరమైన శాస్త్రీయ సాంకేతిక సహకారం నిరంతరం అందిస్తామని తెలిపారు.నాబార్డ్ జిల్లా అభివృద్ధి మేనేజర్ డా. వై. సోము నాయుడు జీఐ ప్రక్రియకు నాబార్డ్ పూర్తి సహకారం అందిస్తుందని, ప్రతిపాదిత పొట్టి మిర్చి సొసైటీకి పంట అనంతర నిర్వహణ, విలువ ఆధారిత ఉత్పత్తులు, మార్కెటింగ్ రంగాల్లో తోడ్పాటు అందజేస్తామని చెప్పారు. వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు స్వాతి, ఉద్యాన శాఖ అధికారి రాజశేఖర్ రైతులు శాస్త్రీయ పద్ధతులను అనుసరించి పొట్టి మిర్చి సాగును విస్తరించాలని సూచించారు.జీఐ ట్యాగ్ లభిస్తే దుర్గాడ పొట్టి మిర్చికి దేశవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు రావడంతో పాటు రైతులకు స్థిరమైన ఆదాయం, మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించగలదని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# గోదావరి జిల్లాల రైల్వే సమస్యలపై కేంద్ర మంత్రికి వినతిపత్రం



**పాలకొల్లు. ప్రజాజ్యోతి రిపోర్టర్ కొట్టి రామం. ఆగష్టు 5.**గోదావరి జిల్లాల రైల్వే సమస్యలపై ఒక ప్రతినిధి బృందం కేంద్ర ఉక్కుభారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి, నరసాపురం ఎంపీ భూపతిరాజు శ్రీనివాస్ వర్మకు ఈ నెల 3న ఢిల్లీ క్యాంప్ కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందచేసినట్లు డి అర్ యు సి సి సభ్యులు జక్కంపూడి లక్ష్మీనరసింహ నాగేంద్ర కుమార్ తెలిపారు. గోదావరి జిల్లాల ప్రజల సౌకర్యార్థం పలు డిమాండ్లను కేంద్ర సహాయ మంత్రి కి ఇచ్చిన వినతి పత్రం లో పొందుపర్చడం జరిగిందన్నారు. కోవిడ్లో రద్దైన లినరసాపురం-విశాఖపట్నం రెగ్యులర్ ఎక్స్ప్రెస్ ను వెంటనే పునరుద్ధరించాలని ప్రత్యామ్నాయంగా సింహాద్రి ఎక్స్ప్రెస్ ను భీమవరం టౌన్ మీదుగా డైవర్ట్ చేయాలని కోరారు. దీనివలన లక్షలాది మంది ప్రయాణికులకు లాబం ఉంటుందని రైల్వే కు రద్దీ తగ్గుతుందని తెలిపారు.ఏటా వేలాది మంది వెళ్లే కాశీ-అయోధ్య యాత్రకు నరసాపురం నుండి నేరుగా ఎక్స్ప్రెస్ నడపాలన్నారు. దీని వలన ఈ ప్రాంతాలనుండి నిమ్మ, కొబ్బరి, చేప, రొయ్యలను ఉత్తరాదికి నేరుగా పంపే అవకాశం ఉంటుందని అదే విదంగా గోదావరి జిల్లాల్లోని రైల్వే స్టేషన్ల ఆధునికీకరణ చేపట్టాలని ఆ వినతిపత్రం లో సూచించారు. ఈ వినతిపత్రాన్ని కేంద్ర మంత్రివర్యులు భూపతిరాజు శ్రీనివాస్ వర్మ కు అందచేయ్యడంతో పాటు రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ రైల్వే బోర్డ్, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ విజయవాడ డివిజనల్ రైల్వే మేనేజర్ కు పంపించడం జరిగిందని జక్కంపూడి లక్ష్మీనరసింహ నాగేంద్ర కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ నరసాపురం-విశాఖపట్నం రెగ్యులర్ ట్రైన్ పునరుద్ధరణ గురించి అడిగినప్పుడు మెయిన్ లైన్ లో కొత్తగా రేకులు వేస్తున్నాము. అవి పూర్తయ్యాక చూద్దామని ఇప్పుడు 100 ట్రైన్స్ బదులు 120-130 ట్రైన్స్ నడుస్తున్నందున ఇబ్బంది అని అధికారులు చెబుతున్నారన్నారు. ఎంత ఇబ్బంది ఉన్నా పూర్వం నుండి గౌరవంగా నడుస్తున్న ట్రైన్ ను ఆపడం భావ్యం కాదని, కొత్త ట్రైన్ కోసం పాత ట్రైన్ ను రద్దు చేయడం సరికాదని ఎన్ని కొత్త ట్రైన్స్ వేసినా పర్లేదు, ముందు పాత ట్రైన్ ను తిరిగి నడపాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారని అయన అన్నారు. ఉభయ గోదావరి జిల్లాల ప్రజలకు విద్య, వైద్య, వ్యాపార అవసరాలకు విశాఖపట్నంతో ప్రత్యక్ష రైలు అనుసంధానం ఎంతో అవసరం అని అయన అన్నారు. గోదావరి జిల్లాల ప్రజల చిరకాల కోరికలను కేంద్ర మంత్రివర్యులు సానుభూతితో పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని కోరుచున్నామన్నారు. ఈ ప్రతినిధి బృందంలో కొల్లికొండ ప్రసాద్, అడపాల శివ సురేంద్ర, అల్లూరి పద్మ, అవిన్ ఉన్నారు.

# పురుషోత్తపట్నంలో ఉచిత మెగా వైద్య శిబిరం ప్రారంభం

## గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి చేతుల మీదుగా ప్రారంభం

## వందలాది మంది గ్రామస్తులకు ఉచిత వైద్య సేవలు



పురుషోత్తపట్నంలో నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభిస్తున్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, సర్పంచ్ బుద్ద ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ తదితరులు



ఉచిత మెగా వైద్య శిబిరంలో రోగిని పరీక్షించి ఆరోగ్య సూచనలు అందిస్తున్న వైద్య నిపుణులు



ఉచిత మెగా వైద్య శిబిరంలో పరీక్ష చేయించుకుంటున్న గుండాల ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి

ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి): పోలవరం జిల్లా ఎటపాక మండలం పురుషోత్తపట్నంలో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్‌సైడ్, భద్రాచలం మరియు పద్మావతి హాస్పిటల్స్, భద్రాచలం సంయుక్త ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మెగా వైద్య శిబిరం విశేష స్పందనతో విజయవంతమైంది. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై వివిధ రకాల వైద్య సేవలను సద్వినియోగం చేసుకున్నారు. స్థానిక ఎంపీటీసీ గొంగడి వెంకట రామిరెడ్డి, సర్పంచ్ బుద్ద ఆదినారాయణ, పంచాయతీ కార్యదర్శి వెంకటేష్ సంయుక్తంగా వైద్య శిబిరాన్ని ప్రారంభించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఇటువంటి ఆరోగ్య శిబిరాల నిర్వహణ ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని వారు పేర్కొంటూ నిర్వాహకులను అభినందించారు. శిబిరంలో ప్రముఖ స్త్రీ, ప్రసూతి వైద్య నిపుణులు డా. మందవ తేజస్వి, పిల్లల వైద్య నిపుణులు డా. సాయి కిషోర్ కంచేటి, డా. ప్రశాంత్, డా. కల్లెం సుకన్యా రెడ్డి పాల్గొని రోగులను పరీక్షించి తగిన వైద్య సలహాలు అందించారు. ఈ సందర్భంగా ఉచిత ఓపీ కన్సల్టేషన్, రక్తపోటు (బీపీ), మధుమేహం (షుగర్) పరీక్షలు నిర్వహించడంతో పాటు అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు. అలాగే శిబిరంలో వైద్యులను సంప్రదించిన వారికి ఒక నెలపాటు అన్ని ల్యాబ్ పరీక్షలు, స్కానింగ్, 2డీ ఈకో, ఈసీజీ పరీక్షలపై 50 శాతం ప్రత్యేక రాయితీ కల్పించినట్లు నిర్వాహకులు తెలిపారు. గ్రామీణ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను చేరువ చేయాలనే లక్ష్యంతో రోటరీ క్లబ్ ఆఫ్ రివర్‌సైడ్, భద్రాచలం మరియు పద్మావతి హాస్పిటల్స్ సంయుక్తంగా ఈ ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ప్రజల నుంచి లభించిన విశేష ఆదరణ తమకు మరింత ప్రోత్సాహాన్ని ఇచ్చిందని, భవిష్యత్తులో కూడా ఇటువంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని పేర్కొన్నారు. ప్రస్తుతం పద్మావతి హాస్పిటల్స్‌లో స్త్రీ, ప్రసూతి వైద్యం (గైనకాలజీ), చిన్నపిల్లల వైద్యం (పీడియాట్రిక్స్), ఎన్‌ఐసీయూ, జనరల్ మెడిసిన్, క్లినికల్ కార్డియాలజీ, ఐసీయూ & క్రిటికల్ కేర్ సేవలతో పాటు క్యాన్సర్ చికిత్సకు సంబంధించిన మెడికల్ ఆంకాలజీ, కీమోథెరపీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఎండోస్కోపీ సేవలు, అలాగే బీపీ, మధుమేహం, థైరాయిడ్ వంటి దీర్ఘకాలిక వ్యాధుల నిర్వహణకు ప్రత్యేక వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని ఆసుపత్రి యాజమాన్యం వెల్లడించింది. ఈ మెగా వైద్య శిబిరంలో పురుషోత్తపట్నం గ్రామపంచాయతీతో పాటు పరిసర గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య సేవలను వినియోగించుకున్నారు.

# బాధిత కుటుంబాలనికి ఆర్థిక చేయూత అందించిన అంకెం...!



జి.కొండూరు :(ఆగష్టు 05,,ప్రజా జ్యోతి బ్యూరో భట్టిప్రోలు నాగేశ్వరరావు):ఎన్టీఆర్ జిల్లా మైలవరం నియోజకవర్గం జి.కొండూరు మండల కేంద్రము లోని గ్రామనికి చెందిన మొగధాటి అమ్మతరావు అనారోగ్యం తో మరణించగా బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని మైలవరం నియోజకవర్గ శాసనసభ్యులు వసంత వెంకట కృష్ణ ప్రసాద్ స్ఫూర్తితో తెలుగు రైతు మైలవరం నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి అంకెం సురేష్ , మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు పజ్జూరు వెంకటేశ్వరావు(బుజ్జి),అందజేసి వారి కుటుంబాలకు పార్టీ అండగా ఉంటుందని తెలియజేసి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలోబేతుపూడి నరసయ్య గారు,యూనిట్ ఇంచార్జ్ బెజవాడ గణపతి రావు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పంట నమోదు చేసుకోండి

- ఏవో అమర్ నాథ్ రెడ్డి



దువ్వూరు,ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని చిన్న సింగన పల్లె గ్రామంలో బుధవారం ఏవో అమర్ నాథ్ రెడ్డి పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి అమర్నాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుత ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు వరి,మొక్కజొన్న,మినుము ఉల్లి,పసుపు మరియు ఇతర పంటలు కచ్చితంగా ఈ క్రాప్ బుకింగ్ అనగా పంట నమోదు చేసుకోవాలని. ప్రభుత్వ పథకాలకు పంట నమోదు పరిగణంలోకి తీసుకొని పంటల భీమా పంటల నష్టం మరియు పండిన పంట మద్దతు ధర తో అమ్ముకునే దానికి,ఈ క్రాప్ బుకింగ్ ప్రామాణికంగా తీసుకుంటారు.కావున అందరూ పంట నమోదు చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. ప్రస్తుతం సాగు చేసిన పంటలు వర్షాభావ పరిస్థితుల్లో ఎల్నినో ప్రభావం తో బోర్ల కింద సాగు చేసిన పంటలను నీటి పొదుపు పాటించవలసిందిగా డ్రిప్ మరియు స్ప్రింక్లర్ల ద్వారా నీటిని అందించడం ద్వారా కరెంటు నీరు మరియు కలుపు నివారణ చేసి,అధిక దిగుబడి సాధించడానికి అవకాశం ఉంటుందని,90 శాతం సబ్సిడీతో డ్రిప్పు మరియు స్ప్రింక్లర్లు ప్రభుత్వ అందజేస్తుందని. రైతులను సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ప్రభుత్వ పథకాలకు ప్రతి రైతు విశిష్ట సంఖ్య కలిగి ఉండాలని.వరి మినుము పసుపు ఉల్లి జొన్న కంది పంటలకు ఆగస్టు 15 తారీకు వరకు పంటల బీమా చేసుకునే అవకాశం ఉందని తెలియజేశారు.పిఏపిఎంఐఎస్ యాప్ ద్వారా యూరియా మరియు డిఏపి రైతులకు పారదర్శకంగా అందిస్తున్నామని.ప్రతి రైతు తన ఆండ్రాయిడ్ మొబైల్ ద్వారా యాప్ డౌన్లోడ్ చేసుకొని ప్రభుత్వ పథకాలు వ్యవసాయ సమాచారం పంటల యజమాని పద్ధతులు తదితర విషయాలు తెలుసుకునే అవకాశం ఉందని తెలిపారు.ప్రకృతి వ్యవసాయ సిబ్బంది మాట్లాడుతూ పి ఎం డి ఎస్ పద్ధతిలో 30 రకాల పంటలు 15 కేజీల విత్తనాలు ఎకరాకు సాగు చేయడం ద్వారా వర్షాలు సకాలంలో కురిస్తే పట్ట చేతికి తీసుకోవచ్చని ఒకవేళ అలా కాకపోతే పశువులకు పశుగ్రాసం కింద అయిన పనికొస్తుందని లేక భూమిలో కలిగి దున్నితే భూసారం పెరుగుతుందని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉద్యాన సహాయకుడు నరసింహ మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

# పాత్రికేయుల సంక్షేమానికి ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి కీలక అడుగు

**రైల్వేల్లో అక్రిడిటెడ్ జర్నలిస్టుల ప్రయాణ రాయితీ పునరుద్ధరణకు ఎంపీ అవినాష్ రెడ్డి విజ్ఞప్తి**

**ప్రధాని మోదీ, కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ**

**జర్నలిస్టుల సంక్షేమానికి కీలక చర్యలు తీసుకోవాలని అభ్యర్థన**



భారతీయ రైల్వేల్లో గుర్తింపు పొందిన (అక్రిడిటెడ్) పాత్రికేయులకు గతంలో అమలులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని తక్షణమే పునరుద్ధరించాలని కోరుతూ వైఎస్సార్ కడప జిల్లా ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో పాటు కేంద్ర రైల్వే, ఎలక్ట్రానిక్స్ సమాచార సాంకేతిక శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్‌కు లేఖ అందజేశారు తన లేఖలో ఎంపీ అవినాష్ రెడ్డి, అక్రిడిటెడ్ జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ రాయితీ పథకం దశాబ్దాలుగా అమలులో ఉన్న ముఖ్యమైన సంక్షేమ చర్య అని పేర్కొన్నారు. భారత ప్రభుత్వం 1950వ దశకాంతంలో ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని, అనంతరం 2009లో ఫోటో గుర్తింపు కార్డు ఆధారిత రాయితీ విధానాన్ని అమలు చేయడంతో పాటు, 2010లో జర్నలిస్టుల జీవిత భాగస్వామి, ఆధారపడిన పిల్లలు మరియు కొన్ని సందర్భాల్లో ఎస్కార్ట్/సహాయకుడికీ ఈ సౌకర్యాన్ని విస్తరించిందని గుర్తు చేశారు.జర్నలిస్టులు ప్రాథమిక ఛార్జీపై 50 శాతం రాయితీ పొందుతూ వచ్చారని, 2016లో జర్నలిస్ట్ కన్సెషన్ పాస్ ద్వారా ఐఆర్‌సీటీసీ ద్వారా ఆన్‌లైన్ ఈ-టికెట్ బుకింగ్ సౌకర్యాన్ని కూడా రైల్వేలు కల్పించాయని వివరించారు.అయితే కోవిడ్-19 మహమ్మారి నేపథ్యంలో 2020 మార్చిలో ఈ రాయితీని నిలిపివేసినప్పటి నుంచి, సాధారణ రైలు సర్వీసులు పునరుద్ధరించబడినప్పటికీ జర్నలిస్టులకు ఉన్న ప్రయాణ రాయితీ సౌకర్యం ఇప్పటివరకు పునరుద్ధరం చేరని లేఖలో పేర్కొన్నారు.సమాజానికి పాత్రికేయులు అందిస్తున్న విశేష సేవలను దృష్టిలో ఉంచుకుని, గుర్తింపు పొందిన జర్నలిస్టులకు రైల్వే ప్రయాణ రాయితీ సౌకర్యాన్ని తక్షణ ప్రాధాన్యతపై పునరుద్ధరించేందుకు రైల్వే మంత్రిత్వ శాఖకు అవసరమైన ఆదేశాలు జారీ చేయాలని ఎంపీ అవినాష్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా పలువురు జర్నలిస్టులు ఎంపీ అవినాష్ రెడ్డి చేసిన ప్రయత్నాన్ని స్వాగతిస్తూ, జర్నలిస్టుల సంక్షేమం పట్ల ఆయన చూపుతున్న చొరవకు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ సర్పంచ్ నాగభూషణం రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గంగుల.



నంద్యాల (శిరివెళ్ల):ఆగస్టు=05 ప్రజాజ్యోతి శిరివెళ్ల (చెన్నూరు) : మండల పరిధిలోని చెన్నూరు గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మెరువ నాగభూషణం రెడ్డి కుటుంబాన్ని ఆళ్లగడ్డ మాజీ శాసనసభ్యులు గంగుల బ్రిజేంద్ర రెడ్డి బుధవారం పరామర్శించారు. గత పది రోజుల క్రితం వైసీపీ నేత మాజీ సర్పంచ్ నాగభూషణం రెడ్డి యొక్క తండ్రి మృతి చెందగా నాటి సమయంలో అందుబాటులో లేకపోవడం వల్ల నేడు నేరుగా చెన్నూరు గ్రామానికి చేరుకొని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నాగభూషణం రెడ్డి తండ్రి గ్రామంలో పెద్ద మనిషిగా ఉంటూ మంచి పేరు సంపాదించుకున్నారని ఆయన ఆత్మకు శాంతి చేకూరి బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం ప్రసాదించాలని కోరారు. మాజీ ఎమ్మెల్యే వెంట మండల వైసీపీ కన్వీనర్ ఇందూరి ప్రతాపరెడ్డి, ఎంపీపీ నాయక్ మహమ్మద్ వసీం, ఇసుకపల్లె భూపాల్ రెడ్డి, వైసీపీ యూత్ లీడర్ దొర్నిపాటి ఇజాజ్ ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై పోరుబాట

**ఆగష్టు 6 నుండి 15 వరకు సిపిఐ ప్రచార పాదయాత్రలు**

**ఆగష్టు 17 న కలెక్టరేట్ ముట్టడి ?**

**సిపిఐ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1న 'చలో ఢిల్లీ'**





నంద్యాల:ఆగస్టు=05 ప్రజాజ్యోతి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న నిరంకుశ, ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఐ సమరశంఖం పూరించింది. సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు ఆగష్టు 6 నుండి 15 వరకు జిల్లా వ్యాప్తంగా ప్రచార పాదయాత్రలు, ఆగష్టు 17న కలెక్టరేట్ ముట్టడి, ఆగష్టు 17 నుండి 28 వరకు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ప్రచార ఆందోళన కార్యక్రమాలు, సెప్టెంబర్ 1న ఢిల్లీలోని రాంలీలా మైదానంలో 'చలో ఢిల్లీ' బహిరంగ సభ నిర్వహించనున్నట్లు పార్టీ నేతలు ప్రకటించారు. ఈ పోరాట కార్యక్రమాలను జిల్లా ప్రజలు, కార్మికులు, రైతులు, యువత పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. బుధవారం నంద్యాల పట్టణంలోని సిపిఐ జిల్లా కార్యాలయంలో సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్, పట్టణ కార్యదర్శి ప్రసాద్, ప్రజా సంఘాల బాధ్యులతో కలిసి సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు కె. రామాంజనేయులు, జిల్లా కార్యదర్శి ఎన్. రంగా నాయుడు ప్రచార గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్రంలో వరుసగా మూడోసారి అధికారంలోకి వచ్చిన మోదీ ప్రభుత్వం దేశాన్ని ఆర్థిక, సామాజిక సంక్షోభంలోకి నెట్టివేసిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలు విపరీతంగా పెంచి నిత్యావసర ధరలు ఆకాశాన్నంటేలా చేయడంతో రూపాయి విలువ రోజురోజుకూ పడిపోతోందన్నారు. నిరుద్యోగ రహిత భారత్ అని నమ్మబలికి, నీట్ పేపర్ లీకేజీలతో విద్యార్థుల భవిష్యత్తును తూర్పారబట్టారని, దీనిపై జంతర్ మంతర్ వద్ద 45 రోజులుగా జరిగిన పోరాటం దేశవ్యాప్తంగా కదిలించిందన్నారు. గతంలో 700 మంది రైతుల ప్రాణాలు బలిగొన్న మోదీ ప్రభుత్వం, ప్రస్తుతం సిబిఐ, ఈడీ వంటి రాజ్యాంగ వ్యవస్థలతో పాటు న్యాయస్థానాలను సైతం తప్పుదారి పట్టిస్తూ ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తోందని విమర్శించారు.మరోవైపు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా అదే ప్రజా వ్యతిరేక బాటలో పయనిస్తోందని ధ్వజమెత్తారు. ప్రచార ఆర్భాటాల కోసం వందల కోట్లు తగలేస్తున్న పాలకులు, ప్రజా సమస్యలను గాలికి వదిలేశారని మండిపడ్డారు. భోగాపురం విమానాశ్రయం పర్యటన పేరుతో ప్రచారానికే రూ.30 కోట్లు తగలేసిన చంద్రబాబు, ఆ నిధులలో కొంత భాగం కేటాయించి నంద్యాలలోని అలగనూరు రిజర్వాయర్‌ను అభివృద్ధి చేస్తే వేలాది మంది రైతులకు సాగునీరు అందేదని హితవు పలికారు. జిల్లాలోని డోన్, ఆత్మకూరు, నందికొట్కూరు నియోజకవర్గాలు తీవ్ర కరువు కోరల్లో చిక్కుకున్నా పాలకులకు పట్టడం లేదన్నారు. ఖరీఫ్ సీజన్ ముగుస్తున్నా పంటల బీమా ప్రీమియం పొరుగున ఉన్న కర్నూలు జిల్లాలో ఎకరానికి రూ.44 ఉంటే, నంద్యాల జిల్లా రైతులకు మాత్రం రూ.450గా నిర్ణయించి నడ్డివిరిచారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిరుద్యోగ భృతి హామీ ఏమైందో చెప్పకుండా జిల్లాలోని మంత్రులు, ఎమ్మెల్యేలు స్వప్రయోజనాల కోసం తాపత్రయపడుతున్నారని ఆరోపించారు.ఉద్యోగాలు, ఉచిత విద్య-వైద్యం, రైతన్నలకు చలామణి అయ్యే చట్టబద్ధ మద్దతు ధర, మహిళా రక్షణ, కాంట్రాక్ట్ ఉద్యోగుల క్రమబద్ధీకరణ, దళితులు, మైనార్టీల హక్కుల రక్షణే ధ్యేయంగా ఈ పోరాటాలు సాగుతాయన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఈ ప్రజా వ్యతిరేక పాలకులకు ప్రజలు తగిన బుద్ధి చెప్పాలని కోరారు. ఆగష్టు 6 నుండి 15 వరకు జరిగే ప్రచార పాదయాత్రలను, ఆగష్టు 17న తలపెట్టిన కలెక్టరేట్ ముట్టడిని, 17 నుండి 28 వరకు ప్రజా సంఘాల ప్రచార ఆందోళనలను మరియు సెప్టెంబర్ 1న జరిగే 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేసి పాలకుల మెడలు వంచాలని పిలుపునిచ్చారు. సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు. ఎస్ సుంకయ్య.మోటా. రాముడు. సిపిఐ నాయకులు. సోమన్న శ్రీనివాసులు.సుబ్బారెడ్డి సామేలు. లక్ష్మీదేవి. రజిత హరినాథ్. శివయ్య. నాగరాజు. ఎర్రిస్వామీ ప్రతాపు. పి రాజు. సుశీలమ్మ. ప్రభాకర్. బాల నరసింహులు. రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు

# గుండె పోటుతో అంగన్వాడీ టీచర్ మృతి



దువ్వూరు,ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి ) మండల పరిధిలోని పెద్ద సింగనపల్లె గ్రామానికి చెందిన అంగన్వాడీ టీచర్ గుండె పోటుతో మృతి చెందినట్లు ఆమె కుటుంబ సభ్యులు తెలిపారు. బుధవారం తెల్లవారుజామున పద్మావతి తన భర్త జొన్నవరం రామచంద్రా రెడ్డికి నాకు నొప్పిగా వుందని తెలపడంతో వెంటనే ప్రొద్దుటూరు ప్రవేట్ హాస్పిటల్ కు తీసుకోని వెళ్ళగా,హాస్పిటల్ లో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు భర్త తెలిపారు.పద్మావతి (50) భర్త, ఇద్దరు మగపిల్లలు వున్నారు.

# డీఎస్సీపై వైకాపా చేస్తున్న ఆరోపణలు సరికాదు

**కూటమి ప్రభుత్వంలో అవకతవకలకు ఆస్కారం లేదు**
**డీఎస్సీపై ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవి**
**ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు**

**ఎటపాక, ఆగస్టు 5 (ప్రజాజ్యోతి):** డీఎస్సీ – 2025 ఉపాధ్యాయ నియామక ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు రాజీనామా చేయాలని వైకాపా చేస్తున్న ఆరోపణలను సీనియర్ నాయకులు , ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు బుధవారం నాడు ఒక ప్రకటనలో తీవ్రంగా ఖండించారు. వైకాపా చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమైనవని, ఎలాంటి అవకతవకలకు ఆస్కారం లేకుండా కూటమి ప్రభుత్వంలో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు నేతృత్వంలో అత్యంత పకడ్బందీ చర్యలతో డీఎస్సీ పరీక్షలు నిర్వహించారని తెలిపారు. 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం అభ్యర్థుల దరఖాస్తు స్వీకరణ నుంచి హాల్ టికెట్ల జారీ, ఆన్‌లైన్ పరీక్ష , ఫలితాల వెల్లడి తుది ఎంపిక వరకు ప్రతి దశలోనూ ప్రభుత్వం పారదర్శకతకు పెద్దపీట వేసిందన్నారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వ హయాంలో ఉపాధ్యాయ నియామకాలపై అనుసరించిన వైఖరిని నాయకులు దొంతు మంగేశ్వరరావు తప్పుబట్టారు. గత పాలకులు 'మెగా డీఎస్సీ' అంటూ ఆర్భాటపు ప్రకటనలు చేసి చివరికి 'టెట్ కమ్ టీఆర్టీ' పేరుతో నియామకాలు చేపట్టి అభ్యర్థులను గందరగోళానికి గురిచేశారని ఆరోపించారు. 2024 ఎన్నికలకు ముందు కేవలం 6,100 పోస్టులతో నోటిఫికేషన్ ఇచ్చి చేతులు దులుపుకొనే ప్రయత్నం చేశారని విమర్శించారు. అయితే తమ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఆ సంఖ్యను 16,347కు పెంచి నిరుద్యోగ యువతకు అండగా నిలిచిందని గుర్తుచేశారు. గతంలో జరిగినట్లుగా అసంబద్ధ విధానాలకు, అభ్యర్థుల భవిష్యత్తుతో ఆడుకునే చర్యలకు తమ కూటమి ప్రభుత్వ పాలనలో తావులేదని స్పష్టం చేశారు. కొందరు కావాలనే అవాస్తవ ప్రచారాలతో ప్రభుత్వ పాలనను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తున్నారని, అలాంటి వాటిని నమ్మవద్దని తెలిపారు. ఈ నియామక ప్రక్రియలో ఏ ఒక్క అర్హుడికి కూడా అన్యాయం జరగలేదని కేవలం మెరిట్ ఆధారంగానే ఎంపికలు జరిగాయన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియలో కూటమి ప్రభుత్వం ఎలాంటి రాజీకి తావు ఇవ్వలేదని, ఈ విషయంలో తమ ప్రభుత్వ నిబద్ధతను మంత్రి నారా లోకేష్ బాబు చరిస్మాను ఎవరూ శంకించాల్సిన పనిలేదని ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు స్పష్టం చేశారు. కాగా టెట్ అభ్యర్థులకు అక్టోబర్ లో మరో డీఎస్సీ నోటిఫికేషన్ వెలువడనుందని , డిసెంబర్ లో కూటమి ప్రభుత్వం పరీక్షలు నిర్వహించనుందని తెలిపారు.


డీఎస్సీ-2025 నియామకాల్లో అవకతవకలకు తావులేదని, వైఎస్సార్‌సీపీ చేస్తున్న ఆరోపణలు పూర్తిగా నిరాధారమని పేర్కొన్న ఎటపాక వైస్ ఎంపీపీ దొంతు మంగేశ్వరరావు

# పట్టపగలే వెలుగుతున్న వీధిలైట్లు.. రాత్రి వేళల్లో అంధకారం!

**అధికారుల నిర్లక్ష్యంపై గొల్లప్రోలు వివిధ ఏరియా ఈబీసీ కాలనీవాసుల తీవ్ర ఆగ్రహం!**



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు (ప్రజా జ్యోతి)**గొల్లప్రోలు పట్టణంలోని ఈబీసీ కాలనీలో వీధిలైట్ల నిర్వహణ అత్యంత దారుణంగా తయారైంది. పట్టపగలు సూర్యుడు మండుతున్న సమయంలో వీధిలైట్లు వెలుగుతూ విద్యుత్ వృథా అవుతుంటే.. సాయంత్రం ఆరు దాటి చీకటి పడితే మాత్రం కాలనీ మొత్తం అంధకారంలో మునిగిపోతోంది. అధికారుల నిర్లక్ష్యానికి ఈ దుస్థితి పట్టిందని స్థానికులు నిప్పులు చెరుగుతున్నారు.చీకటి పడితే చాలు కాలనీ రోడ్లు భయానకంగా మారుతున్నాయి. కనీసం నడవడానికి కూడా వీల్లేని చీకట్లలో మహిళలు, వృద్ధులు, చిన్నపిల్లలు రాకపోకలు సాగిస్తూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. . ఏదైనా జరుగుతే అధికారులు స్పందిస్తారా? అని కాలనీ వాసులు సూటిగా ప్రశ్నిస్తున్నారు.ఈ సమస్యపై సంబంధిత అధికారులకు స్థానికులు అనేకసార్లు మొరపెట్టుకున్నారు. అయినా అధికారులలో ఎలాంటి చలనం లేదు. అని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తూ, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో విఫలమయ్యారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**పన్నుల వసూళ్లలో ఉన్న శ్రద్ధ.. కనీస సౌకర్యాలపై లేదా?**

ఈ సమస్యపై సంబంధిత మున్సిపల్, విద్యుత్ అధికారులకు స్థానికులు అనేకసార్లు చెప్పి అలసిపోయారని అయినా అధికారులలో ఎలాంటి చలనం లేదు. "నిమ్మకు నీరెత్తినట్లు" వ్యవహరిస్తూ, కంటితుడుపు చర్యలతో కాలయాపన చేస్తున్నారే తప్ప, సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో పూర్తిగా విఫలమయ్యారని .ఒక్క వీధిలైట్ పాడైతే.. దాన్ని బాగు చేయించుకోవడానికి సామాన్య ప్రజలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా తిరగాల్సి రావడం పాలకుల నిర్వేదానికి అద్దం పడుతోంది దని "మా రెక్కాడితే గాని డొక్కాడని బతుకులు.. మా పనులు పాడు చేసుకుని ఆఫీసుల చుట్టూ తిరిగే ఓపిక మాకు లేదు. అని పన్నులు మాత్రం సమయానికి ముక్కుపిండి వసూలు చేసే అధికారులు.. కనీస సౌకర్యాలు కల్పించడంలో ఎందుకు ఇంత నిర్లక్ష్యంగా ఉన్నారు?" అని స్థానికులు తీవ్ర ఆగ్రహం, వ్యక్తం చేస్తున్నారు.ఈబీసీ కాలనీలో నెలకొన్న వీధిలైట్ల నిర్వహణ లోపాలను తక్షణమే సరిచేయాలి. సాయంత్రం నుంచి ఉదయం వరకు లైట్లు సక్రమంగా వెలిగేలా యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టాలి. కాలనీ వివిధ ఏరియా ప్రజలు కోరుతున్నారు.

# మధ్యవర్తిత్వం ద్వారా పెండింగ్ కేసులకు పరిష్కారం

**– జూనియర్ సివిల్ జడ్జి బి. జ్యోత్స్న**

**పొందూరు, ప్రజాజ్యోతి న్యూస్ :**కోర్టులో పెండింగులో ఉన్న కేసులులో ఇరు పార్టీలుకి మధ్యవర్తిత్వం వలన కలిగే ప్రయోజనాలు గురించి వివరించి మధ్యవర్తిత్వం ద్వారా కేసులు రాజీ చేసుకోవాలని పొందూరు జూనియర్ సివిల్ జడ్జి ఛైర్పర్సన్ , మండల న్యాయ సేవాధికార సంఘం వారైన బి. జ్యోత్స్న తెలియజేసారు. గౌరవ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, ఆంధ్రప్రదేశ్, అమరావతి , జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, శ్రీకాకుళం వారి ఆదేశాలు మేరకు బుధవారం ఆమె అంబేద్కర్ జంక్షన్, పొందూరు నుండి రాపాక జంక్షన్, పొందూరు వరకు శిక్షణ పొందిన మధ్యవర్థులు, ఇతర న్యాయవాదులు, పొందూరు కోర్టు సిబ్బంది మరియు పోలీస్ సిబ్బందితో మధ్యవర్తిత్వం మీద " ఒన్ కె వాక్ " కార్యక్రమం నిర్వహించారు. అలాగే మధ్యవర్తిత్వం పై శిక్షణ పొందిన న్యాయవాదులు, ఇతర న్యాయవాదులు తో కక్షిదారులు తో అవగాహన సదస్సు నిర్వహించారు. అలాగే కక్షిదారులకు మధ్యవర్తిత్వం పై కరపత్రాలు పంపిణి చేశారు. అలాగే వివాహానికి సంబంధించిన కేసులు, గృహహింస కేసులు,చెక్ బౌన్స్ కేసులు, సివిల్ కేసులు, రాజీకి అనుకూలమైన క్రిమినల్ కేసులు మధ్యవర్తిత్వం ద్వారా పరిష్కరించబడునని,ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో శిక్షణ పొందిన మధ్యవర్థులు కె. అశోక్ కుమార్, వై. వి. బ్రహ్మం, పి. రామ్మోహనరావు, న్యాయవాదులు కె. రమణ మూర్తి, ఎం. రాము, కె. సంతోష్ కుమార్, పొందూరు కోర్టు సూపరింటెండెంట్ డి. స్వర్ణకుమారి సిబ్బంది, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# రాష్ట్ర విజిలెన్స్ కమిటీ సభ్యులుగా ఎంపికైన టి. చైతన్యకు మాదిగల జేఏసీ ఘన సన్మానం

**కడప, ప్రజాజ్యోతి ఆగస్టు 5:** కడప నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న మాదిగల జేఏసీ కార్యాలయంలో బుధవారం మాదిగల జేఏసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు పౌర సరఫరాల శాఖ రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యులుగా ఎంపికైన టి. చైతన్య మరియు రాజశేఖర్లను ఘనంగా సన్మానించారు. మాదిగల జేఏసీ అధ్యక్షుడు పెద్దలపల్లె ఓబులపతి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదురూరు బాబు, కమిటీ సభ్యులు పూల బొకేలు అందజేసి, దుశ్శాలువలు కప్పి అభినందనలు తెలిపారు.నగిశెట్టిపల్లె గ్రామం, బి. మఠం మండలానికి చెందిన టి. చైతన్య నవజీవన సేవా సంస్థ ద్వారా పేదలు, వృద్ధులు, నిరాశ్రయులకు సేవలందిస్తూ కడప నగరంలో ఆశ్రమం, వృద్ధాశ్రమాన్ని నిర్వహిస్తూ అన్నదాన కార్యక్రమాలు చేపడుతున్నారు. ఆయన సంస్థ నిర్వహిస్తున్న స్వచ్ఛంద సేవలను గుర్తించిన ప్రభుత్వం రాష్ట్ర స్థాయి విజిలెన్స్ కమిటీ సభ్యునిగా నియమించింది. ఈ సందర్భంగా టి. చైతన్య మాట్లాడుతూ, ప్రభుత్వం తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తానన్నారు. ఎక్కడైనా అక్రమాలు జరిగినా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి ప్రజలకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని తెలిపారు. తాను చేపట్టే ప్రజా సేవా కార్యక్రమాలకు దళిత నాయకులు, ప్రజాప్రతినిధుల సహకారం అవసరమని కోరారు.కార్యక్రమంలో మాదిగల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు పెద్దలపల్లె ఓబులపతి, గౌరవ అధ్యక్షుడు ఎస్. కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎదురూరు బాబు, ప్రచార కార్యదర్శి పచ్చారం బాలసుబ్బయ్య, అధికార ప్రతినిధి గొడుగునూరు మున్నెయ్య, ఉపాధ్యక్షులు పి. సుబ్బారాయుడు, డి. నరసయ్య, కార్యదర్శి తప్పెట హరిబాబు, పైయింటి సునీల్ కుమార్, గద్దె చిన్న నరసింహులు, డి. వెంకటేష్, ఎంఆర్పీఎస్ సీనియర్ నాయకుడు నరేష్, కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు జన్మదిన వేడుకలు





**కంబదూరు ఆగస్టు 05:(ప్రజా జ్యోతి) న్యూస్ రిపోర్టర్ ఖాన్,** కంబదూరు మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయం నందు బుధవారం మాజీ జడ్పీ విపక్షనేత కరణం రామ్మోహన్ చౌదరి, ఆధ్వర్యంలో కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి,మిఠాయిలను ఒకరి కొకరు తినిపించుకుంటూ, సంతోషంగా సంబరాలను నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమం లో టిడిపి నాయకులు దండా వెంకటేశులు, ఆవుల తిప్పేస్వామి, మండల కన్వీనర్ శివన్న, యంగ్ ఇండియా భాష,తలారి ఎర్రి స్వామి, మారుతి కార్పెంట్ సురేంద్ర, గ్రామ కమిటీ అధ్యక్షుడు గాజుల మారుతి, మార్కెట్ యార్డ్ డైరెక్టర్ బాగేపల్లి రాజా, డీలర్ సీన, డీలర్ మల్లి, నాగలాపురం రాజా, చెక్ పోస్ట్ వెంకటేశులు, తదితర టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# నేడు మైదుకూరులో దీక్ష కార్యక్రమానికి పార్టీ నాయకులు తరలి రావాలి

**– ఇరంగం రెడ్డి శంకర్ రెడ్డి**




**దువ్వూరు,ఆగస్టు 05 ( ప్రజా జ్యోతి )** దువ్వూరు మండలంలోని వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు మైదుకూరు లో నిర్వహించే దీక్షకు తరలిరావాలని దువ్వూరు మండల వైస్సార్సీపీ కన్వీనర్ ఇరగంరెడ్డి శంకర్ రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా శంకర్ రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్సిపి రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే శెట్టిపల్లి రఘురామిరెడ్డి, ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 గంటల కు మైదుకూరు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయం ఎదురుగా వైఎస్ఆర్ విగ్రహం వద్ద నిర్వహించే దీక్ష కార్యక్రమానికి తరలిరావాలని శంకర్ రెడ్డి తెలిపారు.మండలంలోని ఎంపీపీ, ఎంపీటీసీ, జడ్పిటిసి, మాజీ సర్పంచ్ లు,పార్టీ అనుబంధ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు నాయకు లు, తరలివచ్చి దీక్ష కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం చేసిన నిర్వాకం వలన నిరుద్యోగ యువతకు విద్యార్థులకు జరిగిన అన్యాయం పై డీఎస్సీ అక్రమాలపై నిరసన దీక్షను చేపడుతున్నట్లు తెలిపారు.

# కొలుములపల్లిలో తల్లిపాల వారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం



**చింతకొమ్మదిన్నె, ఆగస్టు 5:** ప్రపంచ తల్లిపాల వారోత్సవాల సందర్భంగా బుధవారం చింతకొమ్మదిన్నె మండలం కొలుములపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి, చింతకొమ్మదిన్నె ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి, వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది, సమగ్ర శిశు అభివృద్ధి సేవల పథకం సిబ్బంది, గర్భిణులు, బాలింతలు, తల్లులు హాజరయ్యారు.ఈ సందర్భంగా అధికారులు తల్లిపాలు శిశువుకు అత్యుత్తమమైన, సంపూర్ణమైన ఆహారమని వివరించారు. శిశువు జన్మించిన గంటలోపే తల్లిపాలను ప్రారంభించి, తొలి ఆరు నెలల పాటు తల్లిపాలు మాత్రమే ఇవ్వాలని సూచించారు. తల్లిపాల వల్ల శిశువుకు వ్యాధి నిరోధక శక్తి పెరగడంతో పాటు తల్లి ఆరోగ్యం కూడా మెరుగుపడుతుందని వివరించి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్త నీలం శ్రీదేవితో పాటు సంబంధిత అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రియమైన అందరు పార్టీ జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు,అనుబంధ సంఘాల రాష్ట్ర,జిల్లా నాయకులకు నమస్కారం! క్రింది కార్యక్రమం జయప్రదం చేయాలని మనవి!



**ప్రజాజ్యోతి జిల్లా బ్యూరో సుబ్బు** వైఎస్ఆర్సిపి పార్టీ అధ్యక్షులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుడీఎస్సీ–2025 లో జరిగిన అక్రమాలపై లివై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ నెల 6 వ తేదీ నుంచి 7 వ తేదీ వరకు రెండు రోజులు ఉరవకొండ లోని సబ్ రిజిస్ట్రార్ ఆఫీస్ వద్ద "రిలే నిరాహార దీక్షలు" జరుగును. 06.08.2026 (గురువారం) తేదీన ఉదయం 10:00 గంటలకు జరిగే "రిలే నిరాహార దీక్ష" కు ఉరవకొండ టౌన్ మరియు ఉరవకొండ రూరల్ పరిధియందు గల యువజన మరియు, విద్యార్థి,వై.యస్.ఆర్ ట్రేడ్ యూనియన్ విభాగాల నాయకులతో పాటు అనుబంధ విభాగాల నాయకులు ,కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని మనవి. 07.08.2026(శుక్రవారం తేదీన ఉదయం 10:00 గంటలకు జరిగే "రిలే నిరాహార దీక్ష"వజ్రకరూరు, విడపనకల్లు,బెలుగుప్ప కూడేరు మండలాల విద్యార్థి,యువజన విభాగాలతో పాటు మహిళా,ఇంటలెక్చువల్ ఫోరమ్, సాంస్కృతిక,డాక్టర్స్ వింగ్,వాలంటీర్, పంచాయతీ రాజ్, వికలాంగుల విభాగం మరియు గ్రీవిన్స్ సెల్ విభాగాల నాయకులు,అనుబంధ విభాగాల నాయకులు, కార్యకర్తలు తప్పనిసరిగా హాజరై విజయవంతం చేయాలని ఉరవకొండ మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి మరియు ప్రణయ్ రెడ్డి పత్రికా విలేకరులకు తెలియజేయడం జరిగింది.

# ఎద్దుపెంటలో త్రాగునీటి సమస్యపై సచివాలయాన్ని ముట్టడి చేసిన ప్రజలు,



**డోన్ ప్రజా జ్యోతి ఆగస్టు 5** నంద్యాల జిల్లా డోన్ మండలంలోని ఎద్దు పెంట గ్రామ ప్రజలు మహిళలు దళితుల కాలనీలో తాగునీటి సమస్య పై ఎన్నిసార్లు అధికారులకు చెప్పిన మా సమస్య తిరస్కరించడమే తప్ప మాకు నీళ్ల పరిష్కారం జరుగుట లేదని ట్యాంకర్లతో అరకురగా నీళ్లు సరఫరా చేస్తున్నారని విమర్శించారు మాకు శాశ్వత నీళ్లు పరిష్కారం కావాలని డిమాండ్ చేస్తూ ప్రజలు ఆగ్రహంతో ఎద్దు పెంటలో ఉన్న సచివాలయాన్ని తమ కాలి బిందెలతో ఆగ్రహంతో ముట్టడించడం జరిగినది వెంటనే అధికారులు ఈ సమస్యను పరిష్కరించకపోతే డోన్ మండలం ఎంపీడీవో కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎన్ రంగనాయుడు నారాయణస్వామి తెలిపారు, ఈ కార్యక్రమానికి సిపిఐ పార్టీ నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఎస్సీ కాలనీలలో లోపించిన పారిశుధ్యం.....పట్టించుకోని అధికారులు.... అనారోగ్య పాలవుతున్న ఎస్సీ కాలనీల ప్రజలు




గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): గుంతకల్లు పట్టణ మరియు గ్రామాలలో ఎస్సీ కాలనీలలో పారిశుధ్యం లోపించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ మెంబర్ హరిప్రసాద్ యాదవ్ అన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఉదయం గుంతకల్లు పట్టణంలో ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిట రింగ్ కమిటీ సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి గుంతకల్లు ఆర్డీవో శ్రీనివాస్ సభ అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో గుంతకల్లు రెవిన్యూ డివిజనల్ ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ మెంబర్ ఎస్ హరి ప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ గుంతకల్లు రెవిన్యూ డివిజన్ పరిధిలో భీమిరెడ్డి కాలనీ లో ఎస్సీ సామాజిక వర్గం ఎక్కువగా ఉన్నా కూడా మట్టిరోడ్డులే ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల ఎస్సీ కాలనీలో పారిశుధ్యం లోపించడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంద లకు గురవుతున్నారని కనీసం కాలనీలో బ్లీచింగ్ పౌడర్ ఫినాయిల్ కూడా చల్లడం లేదని ఇళ్ల ముందే చెత్తాచెదారం పేరుకుపో వడం వల్ల కాలనీ ప్రజలు జబ్బుల బారిన పడి తీవ్ర ఇబ్బందులకి గురవుతూ ఆర్థికంగా నష్టపోతున్నారని అలాగే వైద్యం కోసం ఎక్కువ శాతం అట్టడుగు వర్గాల ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని ప్రభుత్వ ఆసుపత్రిలో జబ్బులు నయం చేసే పూర్తిస్థాయి మందులు అందుబాటులో లేకపోవడం వల్ల డబ్బులు పెట్టి బయట మందులు కొనుక్కోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని హరి ప్రసాద్ యాదవ్ తెలిపారు. గుంతకల్లు డిఎస్పి ఆమదాల శ్రీనివాస్ మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు భవిష్యత్తులో పునరావృతమైతే అయితే చట్టపరమైన చర్యలు తప్పవని పేర్కొన్నారు. ఎస్సీ ఎస్టీలను వేధిస్తే అట్రాసిటీ కేసులు నమోదు చేస్తామని పేర్కొన్నారు విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు సాకే గోవిందు, మల్లికార్జున, డివిజనల్ డెవలప్మెంట్ ఆఫీసర్ గోరంట్ల నాగ శేషాచలరెడ్డి, ఎంపీడీవో దేవదాస్, ఎమ్మార్వో రమాదేవి, ఎనిమిది మండలాల సిఐలు, ఎస్సైలు, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు, ఎంఈఓ లు వివిధ శాఖలకు సంబంధం చిన అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేబ్రోలు అనాథ కుటుంబాలకు అండగా నిలిచిన కేటీసీ ప్రవీణ్ చక్రవర్తి

## రెండు కుటుంబాలకు 20,000 ఆర్థిక సహాయం, ఉద్యోగ అవకాశాలు

### జిల్లా బాలల పరిరక్షణ అధికారి, ఐసీడీఎస్ సీడీపీఓ ప్రత్యేక కృతజ్ఞ





కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం (ప్రజా జ్యోతి) మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ, జిల్లా బాలల పరిరక్షణ విభాగం ఆధ్వర్యంలో అమలవుతున్న 'మిషన్ వాత్సల్య' పథకం లబ్ధిదారులతో పిఠాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ కార్యాలయంలో బుధవారం ఒక ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ పథకం ద్వారా అనాథలు, పాక్షిక అనాథ లు, హెచ్ఐవి బాధిత కుటుంబాలకు నెలకు నాలుగు వేల రూపాయల ఆర్థిక సహాయం అందిస్తున్నారు.ఈ ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామానికి చెందిన ఇద్దరు లబ్ధిదారుల దీనమైన కుటుంబ పరిస్థితులను జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. వెంకట్రావ్ అడిగి తెలుసుకున్నారు. వారి పరిస్థితి చూసి చలిం చిన ఆయన వెంటనే కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఉండూరులోని 'కింగ్డమ్ ట్రాన్స్‌ఫార్మేషన్ సెంటర్' వ్యవస్థాప కులు ప్రవీణ్ చక్రవర్తి దృష్టికి ఈ విషయాన్ని తీసుకెళ్లారు.

**వెంటనే స్పందించిన కేటీసీ సంస్థ**

జిల్లా అధికారి విజ్ఞప్తికి ప్రవీణ్ చక్రవర్తి తక్షణమే స్పందించా రు. ఆ రెండు బాధిత కుటుంబాలకు రూ. 10,000 చొప్పున మొత్తం రూ. 20,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కేవలం ఆర్థిక సాయంతోనే సరిపెట్టకుండా, ఆ కుటుంబాలకు శాశ్వత జీవనోపాధి కల్పించేలా తమ కేటీసీ పాఠశాలలో ఒకరికి కేర్ టేకర్ గా, మరొకరికి హాస్టల్ సూపర్వైజర్ గా ఉద్యోగ అవకాశాలను కల్పించి మానవత్వాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కేటీసీ వ్యవస్థాపకులు ప్రవీణ్ చక్రవర్తి మాట్లాడుతూ.. తమ విద్యా సంస్థలో అనాథలు, పాక్షిక అనాథలకు ఉచిత వసతితో కూడిన నాణ్యమైన విద్యను అందిస్తున్నామని తెలిపారు. ఆపదలో ఉండి, అవసరత కలిగిన బాలలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.తమ పిలుపునకు వెంటనే స్పందించి, బాధితులకు కొండంత అండగా నిలిచిన ప్రవీణ్ చక్రవర్తికి జిల్లా బాలల పరిరక్షణ అధికారి సి.హెచ్. వెంకట్రావ్, పిఠాపురం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీఓ మోకా శ్రీకళ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. నిరంతరం పలు సేవా కార్యక్ర మాల ద్వారా ఎన్నో కుటుంబాలకు చిరునవ్వులకు కారణమవు తున్న కేటీసీ సంస్థ సేవలు అభినందనీయమన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ బి. దుర్గారాణి, ఐసీడీఎస్ సూపర్వైజర్ మనసా దేవి, ఇతర సిబ్బంది మరియు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్



ఎమ్మిగనూరు, ఆగస్టు 05(ప్రజా జ్యోతి ): ఎమ్మిగనూరు పట్టణంలోని 16వ వార్డు, 160వ బూత్ పరిధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో "ఇంటింటికి తెలుగుదేశం" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్, వార్డు ఇన్‌చార్జ్‌లు వహీద్, జిక్రియా, బూత్ ఇన్‌చార్జ్ ఖలీల్‌తో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా తాగునీరు, పారిశుధ్యం, వీధి దీపాలు, రహదారులకు సంబంధించిన సమస్యలపై ప్రజల అభిప్రాయాలను సేకరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన వారికి సక్రమంగా అందుతున్నాయా అనే విషయాన్ని కూడా ఆరా తీశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని భాస్కర్ల చంద్రశేఖర్ తెలిపారు. ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రజలకు పార్టీ నాయకులు, కార్యకర్తలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కో-క్లస్టర్ మహేష్, నవాజ్‌తో పాటు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిడిపి సీనియర్ కార్యకర్త మృతి నివాళులర్పించిన నాయకులు





తాళ్ళపూడి, ఆగస్టు 5, ప్రజాజ్యోతి న్యూస్ తాళ్లపూడి మండలం అన్నదేవరపేట గ్రామానికి చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త రేగడమిల్లి సత్యనారాయణ (80) మృతి పార్టీకి తీరని లోటని పలువురు టీడీపీ నాయకులు పేర్కొన్నారు. ఆయన భౌతికకాయానికి టీడీపీ జెండా కప్పి పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఆయన పార్టీ అభివృద్ధికి గ్రామంలో టీడీపీ బలోపేతానికి ఎన్నో సంవత్సరాలుగా విశేష సేవలు అందించారని కొనియాడారు. ఆయన సేవలను పార్టీ శ్రేణులు ఎప్పటికీ గుర్తుంచుకుంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు కొటారు వెంకట్రావు, కరుటూరి వెంకటేశ్వరావు, క్లస్టర్ ఇంచార్జ్ కూచిపూడి గణపతి కృష్ణ, కాకర్ల సత్యేంద్ర, కవల రామాంజనేయులు, డాక్టర్ సూరిబాబు తదితరుల సత్యనారాయణ పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేసి, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు

# గ్రామాల్లో ఇంటింటికి చలో కలెక్టరేట్ కరపత్రాలు పంపిణీ చేసిన సిపిఐ నాయకులు



గుంతకల్లు ఆగస్టు 5 (ప్రజా జ్యోతి): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజావ్యతిరేక విధానాలను నిరసిస్తూ ఈనెల 17న జిల్లా కలెక్టర్ కొత్త నిర్వహించే కార్యక్రమా న్ని విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్రస్వామి బుధవారం ఇంటింటికి సిపిఐ కార్యక్రమంలో భాగంగా వెంకటంపల్లి, తాండ, నాగసముద్రం గ్రామాలలో సిపిఐ నాయకులతో కలిసి ఇంటింటికి కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కార్యవర్గ సభ్యులు వీరభద్ర స్వామి, సిపిఐ సహాయ కార్యదర్శి రామాంజనేయులు యాదవ్ సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ ఎఫ్ ది గౌస్ మాట్లాడుతూ కేంద్రంలో నరేంద్ర మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఎన్నికల హామీలను అమలు చేయకుండా ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, నిరుద్యోగం, నిత్యావసర వస్తువుల ధరల పెరుగు దల, ప్రశ్నపత్రాల లీకేజీలతో యువత ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అలాగే రాగులపాడు ఉపకాలువ పనులు ప్రారంభించాలి అని 2016 నుండి ఈనాటి వరకు వినతి పత్రాలు, నిరసనలు, ధర్నాలు, రిలే నిరాహార దీక్షలు చేపట్టడం జరిగిందినీ రాష్ట్ర ప్రభుత్వం లో స్పందన లేదనీ. ఆగస్టు ఒకటో తారీఖున భోగాపు రం అంతర్జాతీయ విమానా శ్రయని ప్రారంభించడానికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ రావడం జరిగింది. ఆ ప్రారంభం ఖర్చు 40 కోట్ల రూపాయలు అదే 40 కోట్లు ఈ రాగులపాడు ఉపకాల్వ లకు ఖర్చు చేసి ఉంటే 12 గ్రామాలకు శాశ్వత నీటి సమస్య తీరి, సాగు, తాగుకు ఉపయోగపడేదనీ మండిపడ్డారు..ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారే తప్ప రైతులకు, ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమా న్ని ప్రభుత్వాలు తీసుకోవ డం లేదు అని, ఇలాంటి ప్రభుత్వంకి, ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేస్తుతు సమస్య పరిష్కారనికై ఈనెల 17వ తారీఖున వేలాది మందితో చలో కలెక్టరేట్ కార్యక్రమాన్ని సిపిఐ నిర్వహించబోతు న్నాంమని రైతులందరూ కూడా పాల్గొని విజయవం తం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు దేవేంద్ర, ఏఐటీయూసీ మండల కార్యదర్శి దాసరి శ్రీనివాసులు వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు గడ్డం భాష ,నాయకులు నందు బబ్బి ట్రాన్స్పోర్ట్ అమ్మాలి యూనియన్ నాయకులు కదిరప్ప పాత గుంతకల్ అమాలి యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**- రెండేళ్ల నమ్మకం అభివృద్ధి ,సంక్షేమాన్ని ప్రజలకు వివరించిన ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు**



రణస్థలం ,ప్రజాజ్యోతి న్యూస్:కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తుందని ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా సర్పంచుల సంఘం అధ్యక్షులు పిన్నింటి వెంకట భానోజీ నాయుడు అన్నారు. రణస్థలం మండలంలో కూటమి ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇంటింటికీ కూటమి ప్రభుత్వం ,రెండేళ్ల నమ్మకం ,అభివృద్ధి సంక్షేమ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా , తల్లికి వందనం , దీపం 2 , స్త్రీ శక్తి చేనేత కార్మికులకు చేయూత ఆటో డ్రైవర్లకు చేయూత ,అన్నదాత సుఖీభవ ,రాష్ట్ర వ్యాప్తంగా అన్న క్యాంటీన్లు ఏర్పాటు వంటి వివిధ రకాల పథకాల ద్వారా ప్రజల జీవితాల్లో సమూల మార్పులకు శ్రీకారం చుట్టారన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న పలు ప్రజా సంక్షేమ పథకాలు గురించి కూడా ప్రజలకు వివరించారు. అధికారం చేపట్టిన నాటి నుండి అభివృద్ధి , సంక్షేమాన్ని సమపాళ్లలో అందిస్తున్న ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. వృద్ధులు వితంతువులు ,వికలాంగులు అర్హులైన లబ్దిదారులకు ఎన్టీఆర్ భరోసా ద్వారా ఆర్థిక సహాయాన్ని అందించడం జరుగుతుందన్నారు. తల్లికి వందనం పథకం ద్వారా అమలు చేయడంతో పిల్లల చదువుకు ఎంతగానో ప్రోత్సాహం దీపం 2 ద్వారా ప్రతీ కుటుంబానికి ఉచిత గ్యాస్ సిలిండర్లు , స్త్రీ శక్తి కార్యక్రమం ద్వారా మహిళల స్వయం ఉపాధి దిశగా ప్రోత్సహిస్తూ వారి బలోపేతానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. పేదలకు తక్కువ ధరకు నాణ్యమైన భోజనం వంటి ఎన్నో సంక్షేమ పథకాలకు శ్రీకారం చుట్టి ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు రత్నం పెద్ది చిన్నారావు అప్పారావు శ్రీధర్ ,యువత మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తిమ్మాపురంలో భూ వివాదం: కలెక్టర్ ఆదేశాలనూ బేఖాతరు చేస్తున్న అధికారులు!

**బాధిత మహిళ కర్లపల్ల చంద్రిక కన్నీటి పర్యంతంన్యాయం చేయాలని అధికారులకు వేడుకోలు**





కాకినాడ రూరల్, (ప్రజా జ్యోతి) కాకినాడ రూరల్ మండలం తిమ్మాపురం గ్రామంలో భూ వివాదం మరోసారి తెరపైకి వచ్చింది. తమకు చెందిన 22 సెంట్ల భూమిని ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకుని, తమకు న్యాయం చేయాలని గొంచాల గ్రామానికి చెందిన భూ యజమాని కర్లపల్ల చంద్రిక అధికారులను వేడుకున్నారు. బుధవారం ఆమె మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ తన ఆవేదనను వ్యక్తం చేశారు. తిమ్మాపురం గ్రామ రెవెన్యూ పరిధిలోని సర్వే నంబర్ 166/1లో ఉన్న 22 సెంట్ల భూమిని, సరిహద్దు రైతు ముమ్మిడి దొరబాబు ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని చంద్రిక ఆరోపించారు. సుమారు 20 సంవత్సరాల క్రితం పసుపు కుంకుమ నిమిత్తం తన పేరుపై 30 సెంట్ల భూమి నమోదైందని ఆమె తెలిపారు. అనంతరం జాతీయ రహదారి నిర్మాణంలో 8 సెంట్ల భూమి పోగా, ప్రస్తుతం 22 సెంట్లు మాత్రమే మిగిలి ఉందన్నారు. ఈ భూమిని ఆక్రమించుకునేందు కు దొరబాబు ప్రయత్నిస్తుండటంతో, తాను జిల్లా కలెక్టర్‌కు పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేసినట్లు పేర్కొన్నారు. దీనిపై స్పందించిన కలెక్టర్.. సదరు భూమికి సర్వే నిర్వహించి, హద్దులు నిర్ణయించి, తమకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారని చెప్పారు. అయితే, జిల్లా కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలను సైతం స్థానిక అధికారులు అమలు చేయడం లేదని చంద్రిక కన్నీటి పర్యంతమయ్యారు. ఉన్నతాధికారులు వెంటనే స్పందించి, తమ కుటుంబానికి న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఆమె కోరుతున్నారు.

# వరుణ్ తేజ్ ఈసారి హిట్ కొట్టాల్సిందే

మేర్లపాక గాంధీ దర్శకత్వంలో వరుణ్ తేజ్ హీరోగా, రితికా నాయక్‌తో కలిసి నటిస్తున్న చిత్రం కొరియన్ కనకరాజు. ఈ సినిమా వరుణ్ తేజ్ కెరీర్‌లో ఈసారి కొరియన్ కనకరాజు సినిమా అత్యంత కీలకంగా మారింది. వరుసగా వచ్చిన ఫ్లాపుల కారణంగా అతడి మార్కెట్ బాగా పడిపోయింది. మట్కా, ఆపరేషన్ వాలంటైన్, గాండీవధారి అర్జున వంటి సినిమాలు ఒక్కదాన్ని మించి ఇంకోటి ఫ్లాప్ కావడంతో వరుణ్ మార్కెట్ దెబ్బతింది. ఈ విషయాన్ని వరుణ్ తేజ్ స్వయంగా అంగీకరించాడు. అవన్నీ తనకు అనుభవాలుగా మిగిలాయని చెప్పాడు. ఇప్పుడు మాత్రం పరిస్థితులు కొంతవరకు అనుకూలంగా ఉన్నాయి. కొరియన్ కనకరాజు టీజర్, ట్రైలర్‌కు మంచి స్పందన వచ్చింది. దాంతో పాటు యూనిట్ చేసిన ప్రచారం ప్రేక్షకులకు విస్తృతంగా చేరింది. విడుదలకు ముందే సినిమాకు బజ్ రావడం కొంత వరకు వరుణ్ తేజ్‌కు అదృష్టమనే చెప్పాలి. ఈ సినిమా దర్శకుడికి కూడా ఇటీవల కాలంలో చెప్పుకోదగ్గ ట్రాక్ రికార్డు లేకపోవడంతో ఈ సినిమా విజయం అతనికి అత్యవసరం. ఇక ఈ చిత్ర హీరోయిన్ రితికా నాయక్ ఇప్పటికే హిట్‌ల మీద ఉన్న విషయం తెలిసిందే. ఈ సినిమా ప్రధానంగా హీరో-దర్శకుడి భవిష్యత్తును నిర్ణయించనుంది. వరుణ్ తేజ్ కు ఈసారి హిట్ తప్పనిసరి. బజ్, ప్రచారం, అంచనాలు అన్నీ కలిసొచ్చాయి. ఇప్పుడు ప్రేక్షకుల తీర్పే కీలకం. ఈ చిత్రం ఆగస్ట్ 7న ప్రేక్షకుల ముందుకు రానుంది. కొరియా బ్యాక్ డ్రాప్‌లో హారర్ యాక్షన్ కామెడీగా ఈ సినిమా తెరకెక్కుతుంది. వరుణ్ ఇందులో రెండు డిఫరెంట్ పాత్రల్లో నటించాడు.



## నాన్‌స్టాప్ షెడ్యూల్‌లో‘ఫౌజీ’





అగ్ర కథానాయకుడు ప్రభాస్ ప్రస్తుతం ‘స్పిరిట్’ ‘ఫౌజీ’ చిత్రాలతో బిజీగా ఉన్నారు. ఇటీవలే ఇటలీ విహారయాత్ర నుంచి తిరిగొచ్చిన ఆయన హైదరాబాద్‌లో జరుగుతున్న ‘ఫౌజీ’ షూటింగ్‌లో జాయిన్ అయ్యారు. డిసెంబర్ 3న ఈ సినిమా ప్రేక్షకుల ముందుకురానున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో త్వరితగతిన ఈ సినిమా షూట్‌ను పూర్తి చేయాలనే ఆలోచనలో ప్రభాస్ ఉన్నారట. అందుకోసం ఆగస్ట్ నెల మొత్తాన్ని ఈ సినిమాకే కేటాయించారని తెలిసింది. తాజా షెడ్యూల్ నాన్‌స్టాప్‌గా జరుగుతుందని, ప్రభాస్‌పై కొన్ని యాక్షన్ ఘట్టాలతో పాటు కీలక సన్నివేశాలను తెరకెక్కించబోతున్నారని తెలిసింది. 1940 దశకం నాటి స్వాతంత్ర్య సంగ్రామం, రెండో ప్రపంచయుద్ధం తాలూకు ఘటనల నేపథ్యంలో తెరకెక్కిస్తున్న ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడి పాత్రలో కనిపించనున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రచార చిత్రాలు సినిమాపై భారీ హైప్‌ని క్రియేట్ చేశాయి. ఇమాన్వి, మిథున్‌చక్రవర్తి, అనుపమ్‌ఖేర్, జయప్రద, భానుచందర్ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విశాల్‌చంద్రశేఖర్, నిర్మాణం: మైత్రీ మూవీ మేకర్స్, నిర్మాతలు: నవీన్ యెర్నేని, వై.రవిశంకర్, భూషణ్ కుమార్, రచన-దర్శకత్వం: హను రాఘవపూడి.

## కార్తి జోడీగా?

ప్రస్తుతం తమిళనాడు రాజకీయ పరిణామాలకు కథానాయిక త్రిష కేంద్రబిందువుగా మారింది. మరోవైపు ఆమె రాజకీయాల్లోకి రావాలంటూ అభిమానుల నుంచి ఒత్తిడి పెరుగుతున్నది. అయితే ఈ విషయాలేవీ పట్టించుకోకుండా కొత్త సినిమా సన్నాహాల్లో త్రిష బిజీగా ఉంది. తాజా సమాచారం ప్రకారం కార్తి జోడీగా ఈ భామ ఓ సినిమా చేయబోతున్నట్లు తెలిసింది. మోహన్‌రాజా దర్శకత్వంలో కార్తి కొత్త చిత్రాన్ని ఇటీవలే ప్రకటించారు. త్వరలో షూటింగ్ ప్రారంభంకానుంది. ఈ సినిమా కోసం కథానాయిక అన్వేషణలో ఉన్న చిత్రబృందం నయనతార, త్రిష పేర్లను ప్రముఖంగా పరిశీలిస్తున్నట్లు తెలిసింది. నయనతార ప్రస్తు తం వరుస సినిమాలతో బిజీగా ఉండటంతో ఆమె డేట్స్ సర్దుబాటు అయ్యే అవకాశాలు లేవని అంటున్నారు. దాంతో ఈ సినిమాలో త్రిష ను నాయికగా ఖరారు చేయబోతున్నారని చెన్నై సినీ వర్గాల్లో వినిపిస్తున్న ది. ‘పొన్నియన్ సెల్వ న్’ చిత్రంలో కార్తి-త్రిష జోడీగా నటించారు. ఈ నేపథ్యంలో వీరిద్దరి కాంబినేషన్ అభిమానుల్లో ఆసక్తినిరేకెత్తిస్తున్నది.







## అజిత్ రేసింగ్ జర్నీపై డాక్యుమెంటరీ

తమిళ అగ్ర హీరో అజిత్‌కు మోటార్‌స్పోర్ట్స్‌లో మంచి ప్రావీణ్యం ఉన్న విషయం తెలిసిందే. ప్రొఫెషనల్ రేస్‌కార్ డ్రైవర్ అయిన అజిత్ ఇప్పటికే పలు అంతర్జాతీయ రేసింగ్ పోటీల్లో కూడా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో ఆయన రేసింగ్ జర్నీని ఆవిష్కరిస్తూ ‘గ్లాడియేటర్స్’ పేరుతో రూపొందించిన తాజా డాక్యుమెంటరీ త్వరలో థియేట్రికల్ రిలీజ్ కానుంది. బుధవారం ఈ విషయాన్ని వెల్లడిస్తూ కొత్త పోస్టర్‌ను విడుదల చేశారు. ఏ.ఎల్.విజయ్ దర్శకత్వంలో అజిత్ సతీమణి షాలిని ఈ డాక్యుమెంటరీని నిర్మించారు. మోటార్‌స్పోర్ట్స్ ప్రయాణంలో అజిత్ ఎదుర్కొన్న సవాళ్లు, పట్టుదలతో లక్ష్యాలను ఛేదించిన సంఘటనలను ఈ డాక్యుమెంటరీలో చూపించామని, అజిత్ జీవితం తాలూకు మరో కోణాన్ని ఆవిష్కరిస్తూ స్ఫూర్తివంతంగా ఉంటుందని దర్శకుడు ఏ.ఎల్.విజయ్ పేర్కొన్నారు. ఈ డాక్యుమెంటరీకి జీవీ ప్రకాష్‌కుమార్ సంగీతాన్నందించారు. ప్రస్తుతం అజిత్ తన 64వ చిత్రంలో నటిస్తున్నారు. అధిక్ రవిచంద్రన్ డైరెక్ట్ చేస్తున్న ఈ చిత్రానికి ‘డేర్‌డెవిల్’ అనే టైటిల్‌ను ఖరారు చేశారు.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,